ఉత్తమమైన రకము !! చౌకధర!!
నిప్పు పెట్టెలు
మంచికలపనుతో "స్టాండర్డు" మరియు "కా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వికరములకు
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE

ఆంధ్రపత్రిక.

"యెకో" బ్యాటరీరేడియోల
బ్యాటరీలతో సహా రెడిగా ఉన్నవి. మరియు "యెకో" కరెంటు రేడియోలు టేబిలు, సీలింగ్ ఫాన్లు, మోటర్లు దొరకును.
రావు అండ్ మూర్తి,
3-వ లైను, అరండల్ పేట, గుంటూరు.

The Andhra Patrika, Madras, | Regd No 1118. Vol. 34 No 56 WEDNESDAY 4th JUNE 1947 వెల ఒకఅణా | Founder: K. Nageswara Rao

రెండు అధినివేశ రాజ్యాలగా విభజించి వాటికి అధికార దత్తత

భారతసమస్యా పరిష్కారానికి బ్రిటిష్‌ప్రభుత్వ నూత్నపథకం

ప్రజాభిప్రాయం ద్వారా సరిహద్దురాష్ట్ర భవిష్యత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 2: భారతదేశంలో రెండు అధినివేశ రాజ్యాలను ఏర్పాటుచేసి వాటికి అధికారదత్తతచేయడమే బ్రిటిష్ ప్రభుత్వంవారి ఉద్దేశమైనట్లు ఈ ఉదయం కాంగ్రెసు, సిక్కు, ముస్లింలీగు నాయకులకు వైస్రాయి అందజేసిన పథకంలో వున్నదని తెలుస్తున్నది. ఎంత త్వరగా సాధ్యపడితే అంత త్వరగా దేశాన్ని విభజించి, రెండు అధినివేశ రాజ్యాలనూ స్థాపిస్తారు. మూడునాల్గు నెలలలో విభజన తతంగమంతా పూర్తికావచ్చుననీ, వచ్చే ఆగస్టుమాసంనాటికి రెండు అధినివేశ రాజ్యాలు ఏర్పడవచ్చుననీ తెలుస్తున్నది.

ఈ రెండు రాజ్యాలకూ అధినివేశపు హోదా ఎంతకాలం వుండనలెననే విషయాన్ని హిందూస్థాన్ పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తులే నిర్ణయించవలసి వుంటుంది. బ్రిటిష్‌ప్రభుత్వం అధినివేశ ప్రతిపత్తిని ఇచ్చినంతమాత్రాన, రాజ్యాంగ పరిషత్తుల నిర్ణయాలకు ఏవిధంగానూ బాధాకరంగా పరిణమించదు.

ఇటు భారతదేశంలోనూ, అటు ఇంగ్లండులోనూ ఏకకాలంలో ప్రకటించబోతున్న బ్రిటిషుప్రభుత్వ నూత్నపథకంలో ఈముఖ్య ప్రతిపాదనలువున్నట్లు తెలుస్తున్నది:

(1) పంజాబు, బెంగాల్ రాష్ట్రాలను కూడా విభజిస్తూ, దేశవిభజనకు సత్వరమే పూనుకోవడం.

(2) దేశవిభజన పూర్తిఅయి, సంపూర్ణాధికారాలతో రెండు ప్రత్యేక ప్రభుత్వాలు ఏర్పడేవరకూ ప్రస్తుత కేంద్రప్రభుత్వంలో మార్పేమీవుండదు.

(3) దేశవిభజన సమస్యపై ప్రతిరాష్ట్రీ శాసనసభలోట్లు తీసుకొని తన అభిప్రాయాన్ని స్పష్టపరచవలసి వుంటుంది.

(4) రక్షణ రాకపోకసౌకర్యాలు, విదేశ వ్యవహారాలు, ఈ శాఖల విభజన విధానాన్ని కొనసాగించడానికి స్వల్పకాలి అవసరంకొబట్టి పాకిస్థాన్ హిందుస్థాను రాజ్యాంగపరిషత్తులు ఒకనిర్ణయానికి వచ్చేవరకూ ఈ శాఖలపై సంయుక్త అధ్యక్షునికి తగిన ఏర్పాటు జరుగుతుంది.

(5) 'రిఫరెండం' ద్వారా సరిహద్దు రాష్ట్రంలో ప్రజాభిప్రాయాన్ని తీసుకుంటారు. ప్రస్తుత మంత్రివర్గాన్ని ఏ విధంగానూ కదిలించరు. రెండు రాజ్యాంగ పరిషత్తులలో సరిహద్దు రాష్ట్రం దేనిలో చేరుతుందో ఈ విధంగా నిర్ణయించుకుంటుంది.

(6) బెంగాలురాష్ట్ర పరిస్థితి తేలేవరకూ సిల్హెట్‌జిల్లా ఇప్పుడున్నట్లే వుంటుంది. ఆ తర్వాత ఈ జిల్లా అస్సాంలోనే చేరుతుందో లేక, బెంగాలులోనే చేరుతుందో 'రిఫరెండం' ద్వారా నిర్ణయించడమవుతుంది.

(7) ఇకపోతే సంస్థానాల విషయం: బ్రిటిషుప్రభుత్వం 1946, మే 12-వ తేదీన, 16-వ తేదీన చేసిన ప్రకటనల ప్రకారం సంస్థానాల విషయంలో సార్వభౌమాధిపత్యం అంతమవుతుంది. బ్రిటిషు ప్రభుత్వం వీటితో ఏ విధమైన మిలిటరీ ఒడంబడికలనుగాని, తదితర ఒడంబడికలను గాని చేసుకోకుండా తన పలుకుబడిని, ఉపయోగించి అవి రెండు అధినివేశరాజ్యాలలో దేనితోనో ఒకదానితో చేరిపోయేటట్లు బలవంత పెట్టడానికి ప్రయత్నిస్తుంది.

వైస్రాయి నేడు చేయబోతున్న ప్రకటనలో బెంగాల్, పంజాబు రాష్ట్రాలలో 1941 జనాభా లెక్కలప్రకారం ఏయే జిల్లాలు ముస్లిం ఆధిక్యసంఖ్యాక ప్రాంతాలైందీ జిల్లావారీగా తెలియజేస్తాడని తెలుస్తున్నది.

విభజన సమస్యపై ప్రతి రాష్ట్రీ శాసనసభ వోటుచేయవలసి వున్నప్పటికీ పంజాబు బెంగాలు రాష్ట్రాల విభజన సమస్యకే ప్రాధాన్యాన్ని ఇవ్వవలసివుంటుంది. మరు

[8 వ పేజీ చూడుడు]

వచ్చే అక్టోబరులో పార్లమెంట్‌ప్రతిపాదన

లండన్, జూన్ 3: అధికారదత్తతను చట్టబద్ధంగా చేయడానికి అవసరమైన శాసనాన్ని గురించి, పార్లమెంటు అక్టోబరు సమావేశ ప్రారంభ సమయంలో జార్జి రాజు చేసే ఉపన్యాసంలో మరుగుగా సూచింపబడుతుంది. భారతదేశం అవిభక్తంగా ఉంటుందో లేక విభక్తంగా ఉంటుందో తేలేటంతవరకు, అధికారదత్తతను చట్టబద్ధం చేయడానికి అవసరమైన బిల్లుల మునాయిదాలు పూర్తిఅయ్యే అవకాశం లేదు. భారతదేశం విభక్తంగానే ఉంటుందనుకొంటే, యీ బిల్లులు ముసాయిదాలను తయారు చేయడానికి పార్లమెంటరీ రాజ్యాంగరచన ప్రణాళికలకు ఎంతో కాలం పట్టదు. సమైక్య భారతావనిని ప్రాతిపదికగా తీసుకొని 1948 మార్చిలో ఒక బిల్లు పార్లమెంటు సమావేశానికి ప్రతిపాదింపబడుతుంది. విభజనసే భారతదేశం ఆకాంక్షిస్తే ఆ పిమ్మట జరగవలసిన కార్యక్రమాలు పాకు గూడా ఆర్థే వ్యవధిపట్టదు.

ఢిల్లీహరిజనవాడలో కార్యవర్గసమావేశానికివెళుతున్నకాంగ్రెస్‌ప్రముఖులు

బ్రిటిష్‌ప్రభుత్వ నూత్నపథకానికి మూడుపక్షాల అంగీకార సూచన

న్యూఢిల్లీ, జూన్ 2: భంగీకాలనీలో యివ్వాళ రాత్రి 8 గంటలకు కాంగ్రెసు కార్యవర్గం తిరిగి సమావేశమైంది. కార్యవర్గ సభ్యులతోపాటు, సర్దార్ బలదేవ్ సింగ్, జగ్జీవన్‌రాం, డాక్టర్ ఖాన్ సాహెబ్ పండిట్ గోవిందవల్లభపంత్, సురేంద్ర మోహన్‌ఘోష్, జయప్రకాష్‌నారాయణ, రామమనోహర్ లోహియా, రావు సాహెబ్ పట్వర్ధన్‌గారలు గూడా సమావేశానికి హాజరైనారు; ఇవ్వాళ ఉదయం సమావేశంలో వైస్రాయి మౌంటుబాటెన్, నాయకులకు నివేదించిన పథకానికి కాంగ్రెసు సమాధానాన్ని తయారుచేస్తూ కార్యవర్గ సమావేశం అర్ధరాత్రివరకు జరుగుతూనే ఉంది.

బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిపాదనలు తనకు సంపూర్ణంగా, తృప్తికరంగా లేకపోయినప్పటికీ, మొత్తంమీద వైస్రాయి పథకాన్ని, కాంగ్రెసు, లీగ్, సిక్కు నాయకులు ఆమోదించారని తెలుస్తోంది. పథకంలో తమకు ఆక్షేపణీయంగా ఉన్న అంశాలను నాయకులు వైస్రాయికి సూచించారట.

ముస్లింలీగ్ అధ్యక్షుడు జిన్నా నేటి రాత్రి 11 గంటలకు వైస్రాయిని కలుసుకొన్నాడు. బ్రిటిష్ ప్రభుత్వ పథకాన్ని తాను ఆమోదించినట్లు జిన్నా వైస్రాయికి స్పష్టంగా హామీ యిచ్చాడట. అదిగాక యీ పథకాన్ని లీగ్ కౌన్సిల్ గూడ ఆమోదించేటట్లు చేయడానికి తన శక్తికంచన లేకుండా ప్రయత్నం చేస్తానని జిన్నా వైస్రాయికి మాట యిచ్చాడట. బ్రిటిషు ప్రభుత్వపథకంలో అత్యంత ప్రధానమైన విషయాలు పొందుపరుపబడియుండుటచే, యీ పథకంపట్ల ముస్లింలీగు అభిప్రాయాన్ని స్పష్టంగా వ్యక్తీకరించగలిగినది లీగ్ కౌన్సిలే కాబట్టి జూన్ 9 వ తేదీన లీగ్ కౌన్సిల్ సమావేశాన్ని యేర్పాటుచేస్తూ, నేటి సాయంత్రం సమావేశంలో లీగ్ కార్యవర్గం తీర్మానించింది.

సిక్కు నాయకుల సమాలోచన

బాబా బఛిత్తార్ సింగ్ నివాసంలో, ప్రముఖ సిక్కు నాయకులు సమావేశమై దీర్ఘకాలం సమాలోచనలు జరిపారు. సర్దార్ బలదేవ్ సింగ్, మాస్టర్ తారా సింగ్, సర్దార్ ఉజ్జలసింగ్ సర్దార్‌మంగళ్ సింగ్ యింకా ప్రముఖులైన సిక్కు నాయకులు యీ సమాలోచనలలో పాల్గొన్నారు. పంజాబు విభజనకు సంబంధించి సంత వరకు తమకోరిక అంగీకరింపబడుటచే, బ్రిటిషు ప్రభుత్వ పథకం సిక్కు నాయకులకు సమ్మతింగానే ఉంది. కాని విభజన వివరాల విషయంలో తాము ప్రతిఘటిస్తామని ఒక సుప్రసిద్ధ సిక్కునాయకుడు అన్నాడు. చీనాబ్ నదివరకు పంజాబును విభజించాలని సిక్కులు కోరారు. కాని యిప్పుడు గుర్దాస్ పూర్ లాహోరులను గూడా 'పాకిస్థాన్' లో చేర్చడానికి పథకం అంగీకరించింది. ప్రభుత్వ పథకానికి సిక్కు నాయకులు తమ సమాధానాన్ని అర్ధరాత్రి తరువాత వైస్రాయికి పంపారని తెలుస్తోంది. అకాలీ పార్టీ కార్యవర్గం జూన్ 9 వ తేదీన సమావేశం కాబోతున్నది.

అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశం

జూన్ మాసాంతంలోగా అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశం జరుగనున్నదని తెలుస్తోంది.

వైస్రాయితో కాంగ్రెసు, సిక్కు, లీగ్ నాయకుల రెండవనాటి సమావేశం

అరగంట ముందుగానే వచ్చి రాజప్రతినిధితో పండిట్ నెహ్రూ గోష్ఠి

న్యూఢిల్లీ, జూన్ 3: నిన్న ఉదయం రెండుగంటలసేపు జరిగి వాయిదాపడిన నాయకుల సమావేశం వైస్రాయిభవనంలో ఈ ఉదయం 10 గంటలకు తిరిగి ప్రారంభమైంది. పండిట్ నెహ్రూ ఒక అరగంట ముందుగానే వచ్చి, వైస్రాయితో గోష్ఠి జరుపుతూండగా లీగ్‌సభ్యుడు లియాకత్ అలీఖాన్‌గారు వచ్చారు. వీరి వెన్వెంటనే సర్దార్ అబ్దుర్‌రాబ్ నిష్తార్, బలదేవ్ సింగ్, సర్దార్ పటేల్, రాష్ట్రపతి కృపలానీగారలు వచ్చారు. కృపలానీ, పటేల్, బలదేవ్ సింగ్‌గారలు ముగ్గురూ కలసి వచ్చారు.

లీగ్ అధ్యక్షుడు జిన్నా టంచనుగా 10 గంటలు కొట్టేసరికి వైస్రాయిభవనానికి వచ్చారు. వైస్రాయి మిలిటరీ సెక్రటరీ కర్నల్ క్యూరీ వీరందరికీ సింహద్వారవద్ద స్వాగతం చెప్పారు.

ఈరోజు నాయకుల సమావేశం దాదాపు 90 నిమిషములపాటు మాత్రమే జరిగింది. సర్దారు పటేల్, లియాకత్ అలీఖాన్, ఆచార్య కృపలానీ అబ్దుర్‌రాబ్‌నిష్తార్‌గారలు సభాస్థలినుంచి ముందు వచ్చారు. జిన్నా, నెహ్రూ, బలదేవ్ సింగ్‌గారలు మాత్రం వైస్రాయితో సంప్రతిస్తూ కొంచం మరి కొంతసేపు వున్నారు.

ప్రస్తుత ప్రజాపరిషత్తుకు ఆటంకమేదీ వుండదట

బ్రిటిష్ పార్లమెంటులో వెంటనే శాసనప్రతిపాదనజరగవచ్చు

న్యూఢిల్లీ, జూన్ 2: "ప్రస్తుత సమాలోచనల ఫలితంగా యేర్పడే ఒకటి లేక రెండు భారత ప్రభుత్వాలకు అధినివేశ ప్రతిపత్తి ప్రాతిపదికపైన యీ సంవత్సరమే అధికారాన్ని దత్తంచేయడానికిగాను పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ఒక శాసనాన్ని ప్రతిపాదించుటకు బ్రిటిషు ప్రభుత్వం యోచిస్తున్నట్లు అతి విశ్వసనీయంగా తెలుస్తోంది" అని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

ప్రస్తుత రాజ్యాంగ పరిషత్తు కార్యకలాపాలకు అవరోధం కల్పించాలని బ్రిటిషుప్రభుత్వం సంకల్పించడం లేదు. కాని ఈ రాజ్యాంగ పరిషత్తులో యిప్పుడు ప్రాతినిధ్యం లేకుండా ఉన్న ప్రాంతాలకు మరియొక రాజ్యాంగ పరిషత్తును నిర్మించడానికి బ్రిటిషు ప్రభుత్వంయేర్పాటు చేస్తుంది. ఇలా రెండవ రాజ్యాంగ పరిషత్తు నిర్మాణంగూడ పూర్తియైన పిమ్మట, యేప్రభుత్వానికి లేక ప్రభుత్వాలకు అధికారాన్ని దత్తంచేయాలో నిర్ణయించడం సాధ్యమౌతుంది.

అన్నిపక్షాలఅంగీకారం

న్యూఢిల్లీ, జూన్ 3. "బ్రిటిషుప్రభుత్వ పథకాన్ని తాము ఆమోదించినట్లు కాంగ్రెసు, లీగు, సిక్కు నాయకులు యివ్వాళ ఉదయం జరిగిన సమావేశంలో మామూలుగా వైస్రాయికి తెలియజేశారు. కాంగ్రెసు, సిక్కునాయకులు బ్రిటిషుప్రభుత్వ పథకాన్ని తాము స్పష్టంగా ఆమోదించినట్లు తెలుపుతూ, వైస్రాయికి రెండు లేఖలు పంపారు. పోతే లీగు అధ్యక్షుడు జిన్నా ఆమోదం లీగ్‌కౌన్సిల్ నిర్ణయానికి లోబడి ఉంటుంది.

సాయంత్రం 7 గంటలకు నాయకులు తమ బ్రాడ్‌కాస్టు ప్రసంగంలో బ్రిటిషుప్రభుత్వ పథకాన్ని తాము ఆమోదించినట్లు వెల్లడిస్తారు. వివిధ మతాలమధ్య సామరస్యాన్ని నెలకొల్పాలని కోరుతూ నాయకులు విజ్ఞప్తిచేస్తారు.

దేశవిభజన మూలంగా ఉత్పన్నమయ్యే కొన్ని సమస్యలనుగురించి నేటి సమావేశంలో వైస్రాయి నాయకులకు వివరపరిచాడని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ విభజన వివిధ రంగాలలోను. రక్షణ విదేశాంగ వ్యవహారాలు. రాకపోకలు మున్నగు వాటన్నిటిలోను అమలు వర్తించుతుందని ఒక అభిప్రాయం వ్యాపించింది: భారతసైన్య విభజన విషయం ప్రస్తుతానికి కొంతకాలం వరకు వాయిదా వేస్తారని యిదివరకు స్పష్టంచుకొన్న అభిప్రాయం నేడు నిరాధారమైనాయి.

అంతేగాదు, యావద్భారతదేశానికి ఒకే రకమైన విదేశాంగ విధానం ఉంటుందనే విషయం గూడా సంశయాస్పదమే.

ప్రాదేశిక సూత్రాల ననుసరించి భారత సైన్య విభజన జరుగుతుందని ఒకరు సూచిస్తున్నారు. దేశాన్ని విభజనచేయడం తప్పదని. ఆ విభజన కార్యక్రమం వెంటనే ప్రారంభమౌతుందని తెలుస్తోంది.

ప్రస్తుత తాత్కాలికప్రభుత్వం యింకా రెండునెలలదాకా యథాతథంగానే ఉంటుందని. అప్పటికి అధికారదత్తతకు సంబంధించి పార్లమెంటులో శాసన ప్రతిపాదన ఆమోదించబడగలదని విభజనకార్యక్రమం గూడా ఒక పద్ధతి చేసుకొంటుందని తెలుస్తోంది. ఇదిపూర్తియైనపిమ్మట పాకిస్థాన్ కేంద్ర ప్రభుత్వాన్ని స్థాపించడం సుగమం కాగలదు.

ఫెడరల్ ప్రభుత్వస్థాపనద్వారా ఇండోనీషియాలో శాంతిస్థాపన

డచ్చి అధికారవార్తాసంస్థ ప్రకటన

హేగ్, జూన్ 2: శాశ్వతిక ఫెడరల్ ప్రభుత్వాన్ని నిర్మించటానికి. దేశంలో శాంతి నెల్పరచటానికి, తాము చేసిన ప్రతిపాదనలకు ఇండోనీషియా అంగీకరించకపోతే, ఈసమస్య ఇంతో విధంగా పరిష్కరించ బడుతుందని నెదర్లాండ్సు ప్రభుత్వ వార్తాసంస్థ ఈరాత్రి తెలియజేసింది. ఐతే డచ్చి ప్రభుత్వం 'లింగాడ్‌యాతి' ఒడంబడికనే తన విధానానికి ప్రాతిపదికగా తీసుకుంటుందని తెలుస్తున్నది. ఇండోనీషియా కూడా చేయటానికి అంగీకరిస్తే హాలండు తన సైనికబలాన్ని తగ్గించటానికి సిద్ధంగా ఉన్నదనీ, లింగాడ్‌యాతి ఒడంబడికను పూర్తిగా మన్నిస్తూనే ఈ ప్రతిపాదనలు చేయబడినవి గనుక అవిస్వీకరించబడటానికి ఎక్కువ అవకాశాలున్నవనీ ఆవార్త తెలియజేస్తున్నది.

స్వతంత్రరాష్ట్ర స్థాపన

బటేవియా, జూన్ 2: డచ్చి ఈస్ట్ ఇండీస్ ప్రభుత్వం డచ్‌బోర్నియోలో గ్రేటర్ డ్యాక్ టెరిటరీ అనేపేరుతో ఒక క్రొత్త స్వతంత్రరాష్ట్రాన్ని స్థాపించడానికి ఆమోదించింది క్రిందటి నెలలో తక్కిన బోర్నియోకంతకూ అంగీకరించినట్లుగా ఆ రాష్ట్రానికి స్వాతంత్ర్యం ఇస్తూ ఇండోనీషియా సంయుక్తరాజ్యాల సంఘంలో స్థానంపొందే అవకాశమిచ్చే కొత్తచట్టపు ముసాయిదాలు ఒకనెలలో తయారవుతాయి. ఆప్రాంతాలకు నెదర్లాండ్సు హైకమిషనరు పర్యటన చేసింతర్వాత దాని మీద సంతకాలు చెయ్యడం జరుగుతుంది.

పసుమటి బోర్నియోకు తూర్పుగా ఉన్న ప్రాంతమూ, దక్షిణ బోర్నియో తీరంలో ఒక కోనా కలిపి ఈ డ్యాకు రాజ్యంలో 1,50,000 ల చదరపు కిలోమీటర్ల ప్రదేశం ఉంటుంది. కిరాతజాతులతో కలిపి ఇందులో 3,20,000 జనాభా ఉంటుంది. దీని ముఖ్యపట్టణము కాల్స్ కాపాస్.

విభక్త భారత దేశ భవిష్యత్తు

ప్రస్తుతం మనం చేసే కృషిపై ఆధారపడివుంటుందని మహాత్ముని ఉద్ఘాటన

'సమస్త ప్రపంచానికి ఏకప్రభుత్వస్థాపన అవసరం'

బొంబాయి జూన్ 1: భారతదేశ భవిష్యత్తు మేము వర్తమానకాలమున చేయుదానిపై ఆధారపడియుండును' అని అమెరికన్, యునైటెడ్ ప్రెస్ విలేఖరి గెరాల్డు రాక్ అడిగిన ఆరుప్రశ్నలకు న్యూఢిల్లీ నుండి నేడు తింతిమూలమున సమాధానమొసంగుచు గాంధిమహాత్ముడు చెప్పెను.

గ్రేట్ బ్రిటను భారతీయులకు అధికారమును సంక్రమింపజేయుటకు సంబంధించిన క్లిష్టసమస్యలలో నిమగ్నులైయున్నప్పటికీ మహాత్ముడు అనేకమాసముల యనంతరము మొదటిసారి ప్రపంచము నెదుర్కొనుచున్న ప్రధాన సమస్యలవిషయమయి వ్యాఖ్యానము గావించెను. 'భారతదేశ భవిష్యత్తు మేమిప్పుడు చేయుదానిపై ఆధారపడి యుండును' అని మహాత్ముడు చెప్పుటవల్ల రాజప్రతినిధికిని భారత రాజకీయ నాయకులకును మధ్య యిప్పుడు జరగుచున్న సంభాషణలు మహాత్ముని దృష్టిలో యెంత ప్రాముఖ్యము వహించుచున్నది స్పష్టమగుచున్నది.

విదేశీయ సమస్యలపై గాంధిమహాత్ముడు వ్యాఖ్యానము గావించుచు, ప్రపంచములో శాంతి, సమరసభావము నెలకొనవలసిన యెడల వివిధదేశముల ప్రతినిధులతో కూడిన ఒక కేంద్ర పాలకవర్గము క్రింద ప్రపంచము ఏకముగానుండు టత్యావశ్యకమని గాంధిమహాత్ముడు చెప్పెను. అమెరికా రష్యాలు యుద్ధమునకు తలపడుట సాధ్యమేయైనను అత్యంతము అసంభావ్యమని మహాత్ముడు తలచుచున్నాడు. బ్రిటిషువారు వెళ్లిపోయిన తరువాత ఈ జిల్లా, నూడా ను ఏకముకావలెనని మహాత్ముడు చెప్పెను. యూదులు దౌర్జన్యమార్గమును విడనాడవలసిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పెను. అహింసాతత్వములో మహాత్ముడు అచంచల విశ్వాసమును పునరుద్ఘాటించి అహింసామార్గము ప్రపంచప్రజల కష్టములన్నిటిని తొలగింపగలదని ప్రకటించెను.

ప్రశ్నోత్తరముల పాఠము

ప్రశ్న: సద్యో పరిష్కార పెట్టెబెడను భారతదేశము ఉత్తరోత్తరా ఒక కేంద్రప్రభుత్వము క్రింద ఏకముకాగలదని మీరు భావించుచున్నారా?

(శేష పేజీ చూడుడు)

ఆంధ్రగ్రంథమాల ప్రచురణ



వెల ప్రతి 1-కి రు. 2-0-0, పోస్టుఖర్చు 0-8-0, మొత్తంసొమ్ము మనీఆర్డరు ద్వారా పంపవలెను. వి.పి. లు పంపబడవు.

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ జ్యేష్ఠ బ॥ ప్రథమ
1947 సం॥ జూన్ 4 బుధవారం
బ॥ ప్రథమ రా 3 1 జ్యే రా 10 28 తు
బ॥ ద్వితీయ జూన్ 5 గురువారం
గు॥ ద్వితీయ తె 5 22వరా 1 16 శ్రవణం
ఉ 7-21 ల 9-9 తు.

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ జ్యేష్ఠ బ॥ ప్రథమ
బుధవారము

ఆంధ్రులు మెల్కొనవలెను

భాషాసూత్రము ననుసరించి రాష్ట్రముల విభజన జరుగవలెనని గత ఏప్రిల్ మాసమున తమిళనాడు రాష్ట్రకాంగ్రెసుసంఘము తీర్మానించినందుకు, సంతసము తెలిపియుంటిమి. అయితే ఉత్తరమున తిరుపతివరకు తమిళనాడులో చేరవలెనను సూచన వాదములకు దారితీయునని, తిరుపతి ఆంధ్రులదని చారిత్రక, స్వాభావిక నిదర్శనములు కలవని ఆ సందర్భమున సూచించియుంటిమి. తిరుపతి తమిళులదనుట ఎంత హాస్యాస్పదమైనదీ చెప్పుటకు వాదము లనవసరము. నూతన రాష్ట్రములు పరిష్కరించుకొనవలసినది ఒక సరిహద్దులే కాక ఇపుడు అందరికి ప్రధానమైనగరముగనున్న మద్రాసు నగరసమస్యకూడ పరిష్కారము కావలసియున్నది. ఇవన్నియు తరువాత తేల్చుకొనవలసిన అంశములు. వాటివిషయమున ప్రస్తుతము తగాదాపడిన అసలుప్రధానమగు రాష్ట్రనిర్మాణము నుండి దృష్టి చెదరగలదు.

కాని తమిళనాయకులు ఆదృష్టితో వ్యవహరింపదలచినట్లు లేదు. తిరుపతివరకు తమిళనాడులో చేరవలెనను తమిళనాడు రాష్ట్రకాంగ్రెసు సూచనను సమర్థించిన సి.ఎన్.ముత్తురంగ మొదలియార్ గారు 13వ తమిళసమావేశమునకూడ ఉద్ఘాటించిరి. తిరుపతి మొదలు కన్యాకుమారి అగ్రంవరకు తమిళప్రాంతమని తమిళ సాహిత్యము తెలియజేయుచున్నదనివిద్యాశాఖామంత్రి శ్రీఅవినాశలింగం చెట్టియారుగారనిరి. శ్రీ ముత్తురంగ మొదలియారు గారు మద్రాసు తమదేననుటకు జనాభాలెక్కలను ఆధారముగ తెలిపిరి. తిరుపతిని చేర్చుకొనుటకు సాహిత్యము, మద్రాసును తీసికొనుటకు జనాభాలెక్కలను వారు నిదర్శనముగ చెప్పుచున్నారు. దానిని బట్టి వారివాదము ఎంత బలహీనమైనదో వేరుగ చెప్పనవసరము లేదు. రెంటికి రెండుభిన్నసూత్రములను వర్తింపజేయుచున్నారు. తమిళగ్రంథముదేవిలోనో తిరుపతి తమదనప్రసక్తియున్నదక్షిణమున మధుర తంజావూరు మొదలైన ప్రాంతములవరకు ఆంధ్రరాజులు ఏలుబడిక్రిందయున్నట్లు చారిత్రక నిదర్శనములే యున్నవిగదా? శ్రీ అవినాశలింగంచెట్టిగారు ఆ అంశమును గుర్తించుట మంచిది. మద రాసుకు జనాభాసూత్రము వర్తించిన తిరుపతికి ఆ సూత్రము వర్తింపదు కాబోలు! తిరుపతి దేవస్థాన వ్యవహారములు అనాదినుండి తెలుగునందే వ్రాయబడుచున్నవి.

మద్రాసునందు నేడు తమిళుల సంఖ్య అధికమగనే యుండవచ్చును. అంతమాత్రముచేత అది తమిళులదను వాదము సమర్థనీయము కాజాలదు. చరిత్రనిదర్శనములు ఆంధ్రులకు సంపూర్ణముగ అనుకూలముగ నున్నవి. దక్షిణాది రైలుమార్గము ముందు నిర్మింపబడిన కారణముగ తమిళదేశీయులు ముందు ఎక్కువగ వ్యాపారమునకు తదితర వ్యాపకములకు మద్రాసుకు చేరియుండిరి. ఆ కారణముగ ఇపుడు వారిప్రాబల్యము ఎక్కువైనది. నేడు మద రాసులో గుజరాతీలు మార్వాడీలు అనేకులున్నారు. అంతమాత్రముచేత వారికి మద్రాసులో ప్రత్యేకస్థానముండజాలదు. అదే విధముగ తమిళుల జనాభా అధికముగా యున్నదకు కారణముచేత మద్రాసు తమది అనుటకు వీలు లేదు. కాకపోయిన చిరకాలముగ అనేకరకములుగనున్న సంబంధమునుబట్టి ఉభయుల ప్రత్యేకమైన సమష్టి ప్రాంతముగ నుండవలెననుటలో కొంత అయిననూ అర్థమున్నది. రాజ్యాంగపరిషత్తు సలహాదారుడైన సర్ బి. ఎన్. రావుగారి పథకముకూడ మద రాసు సమష్టి ప్రాంతమైన ప్రత్యేకరాష్ట్రముగ నుండవలెననియే సూచించినది. వెనుక కాంగ్రెసు కార్యవర్గము తీర్పు ఇచ్చుటలో ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ సంఘము తన కార్యాలయమును మద్రాసులో ఏర్పరచుకొనవచ్చునని తెలియచేసినది. ఈ రెండు అంశములూ కూడ మద్రాసు తమిళులదని చెప్పుటకు వ్యతిరేకముగ బలవత్తరమైన వాదములుగ నున్నవి. సరిహద్దు నిర్ణయసంఘ సమక్షములో తమవక్ష వాదమును చెప్పుటకు ఇపుడే ఒక సంఘమును నిర్ణయించవలెనని శ్రీ ముత్తురంగ మొదలియారుగారు సూచించిరి. మద్రాసువీధుల పేర్లను తమిళమునందుకూడ వ్రాయించవలెనని సభవారు తీర్మానించిరి. ప్రస్తుతము పెద్దవీధుల పేర్లు అన్నీ ఇంగ్లీషునందే వ్రాయబడియున్నవి. చిన్న వీధులుకొన్ని తమిళమునందున్నవి. తెలుగున అంతకు తక్కువగనున్నవి. తమిళమున వ్రాయబడిన రేపు సరిహద్దు నిర్ణయసంఘమున సాక్ష్యమున కుపకరించునని వ్యూహము పన్నుచున్నారేమో తెలియదు. తమిళములో వ్రాసిన తెలుగులో వ్రాయుట కూడ తప్పదు. అందుకు ఆంధ్రులు పట్టు పట్టవలెను.

వివాదవిషయములను సరిహద్దు నిర్ణయసంఘానికి వదలివేయవలెనను అభిప్రాయముతో ఆంధ్రనాయకులు తమిళనాయకుల ఉపన్యాసములయెడ, తీర్మానములఎడ అక్షేపవహించి యుండవచ్చును. కాని ఇకమీదట ఆవైఖరివల్ల లాభములేదని చెప్పవచ్చును. ఈ మధ్య జరిగిన ప్రత్యేకాంధ్ర మహాసభలో శ్రీ ప్రకాశంపంతులు గారు రుపన్యసించుచూ మద్రాసు ఆంధ్రుల దేననిరి. శ్రీ సుబ్బరాయను ముత్తురంగ మొదలియారు మొదలైనవారి ఉపన్యాసములు శ్రీ ప్రకాశంగారి ఉపన్యాసమునకు జవాబనుటకు వీలులేదు. సంపూర్ణమైన పూర్తిప్రయత్నముతో కూడిన ఉద్యమమనుటకు సందేహములేదు. కాబట్టి దాని నెదుర్కొనుటకు సమగ్రమగు శీఘ్రప్రయత్నము చేయ ఆంధ్రులు బూనుకొనవలసియున్నది.

యుద్ధవిరామ షరతులు

ఇండోనీషియను సేనలు ఉల్లంఘించుచున్నారను ఆరోపణ

బటేవియా, జూన్ 2: నెదర్లాండ్సు సేనలును ఇండోనీషియన్ రిపబ్లికన్ సేనలును గావించుకొనియుండిన యుద్ధవిరామ ఒడంబడిక షరతులను ఇండోనీషియన్ రిపబ్లికన్ సేనలు బాహుళ్యంగా ఉల్లంఘించుచున్నారని నెదర్లాండ్సు సైనికాధికారులు నేడు గావించిన ప్రకటన మూలమున తెలియుచున్నది. ప్రకటనయందలి ఆరోపణలు దిగువ నొసంగబడుచున్నవి. రిపబ్లికనులు మెదన్, సౌమరాంగ్, బాంజోంగ్ లవద్దనున్న డచ్చి సైనికశ్రేణుల మీద లేదా వాటికి కొంచెము వెలుపల కొత్త స్థావరములను నిర్మించుచున్నారు. (2) డచ్చివారి ఆక్రమణలోనున్న మెదన్, పెరాంగులలోనికి ఆహారము దెచ్చు నావలను అడ్డగించుచున్నారు. (3) సోరబాయా రంగములో వారు గత వారము డచ్చిసైనిక స్థావరములపై 20 సార్లు తుపాకులు కాల్చి, తమ్ము రక్షించుకొనుటకు డచ్చివారు శతఘ్నులను ప్రయోగింపవలసినవారైరి. (4) మెదన్, రంగమునందలి తూర్పుభాగముపై వారు నిరంతరము తుపాకులు కాల్చుచున్నారు. ఉత్తర పశ్చిమ భాగములలోకి ఒక్కొక్కరే వచ్చి చేరుచున్నారు. మార్చి 25 తేదీ లగాయతు, అనగా చెరిబోన్ ఒడంబడిక జరిగిన దిలగాయతు మెదన్ ప్రాంతములో వారు యుద్ధవిరామ షరతులు 80 సార్లు ఉల్లంఘించిరి. ఐరోపియనులను ఎత్తుకొనిపోవుచున్నారు. డచ్చి సేనయందలి ఇండోనీషియన్ సైనికుల భార్యలు, పిల్లలు రిపబ్లికన్ ఇంటరన్మెంటు క్యాంపులలో నుంచియున్నారు (5) జావాయందలి బటేవియా జాంబోజల్ రంగములపాడుగున డచ్చివారిపై అప్పుడప్పుడు తుపాకులు కాల్చుచుండిరి. (6) రిపబ్లికనుల సైనిక కార్యకలాపముల మూలమున వెలుపలి ద్వీపములలో డచ్చివారు సెలివిస్ దక్షిణముగానును, బోర్నియో దక్షిణముగానును గస్తీ తిరుగవలసిన వారైరి.

బలిద్వీపములో దౌర్జన్యము హెచ్చుచున్నదని, గతవారం రిపబ్లికను సైనిక కార్యకలాపములు హెచ్చినవని సైనికాధికారుల ప్రతినిధియొకడు చెప్పెను. పెద్ద యంత్రముతో ఎడతెగకుండా రాళ్లువేసి ఇండోనీషియను రిపబ్లికనులు జావాయందలి గెంపాలులోనున్న డచ్చిసైనికులను వేధించుచున్నారని నెదర్లాండ్సు సైనికాధికారియొకడు చెప్పెను. అ. అ. ప్రె.

చైనా ప్రభుత్వం రాజీ చేసుకోవాలి

పీపుల్స్ కౌన్సిల్ తీర్మానం

నాన్‌కింగ్, జూన్ 2: చైనా కమ్యూనిస్టులతో సంధిచేసుకొమ్మని ప్రభుత్వాన్ని కోరుతూ చైనాలోని అత్యున్నత ప్రజాప్రతినిధిసంస్థ పీపుల్స్ కౌన్సిల్ ఈ వేళ తీర్మానించింది.

కమ్యూనిస్టు సమస్యను రాజకీయంగా పరిష్కరించటానికి హృదయపూర్వకంగా సంకల్పులమని ప్రభుత్వం తిరిగి ఉద్ఘాటించాలని వీరు కోరారు. గత సంవత్సరం జనవరి 10 వ తేదీనాటి స్థానాలకు రెండు చైనాలూ మరలిపోవలసినదనీ, కొత్త ప్రజాపరిషత్తును వెంటనే ఏర్పరచవలసినదనీ తాము చేసిన యుద్ధ విరామపు నిబంధనలను ఉపసంహరించుకొని, శాంతిస్థాపన కొరకు జాన్ కింగ్ సభకు వెంటనే ప్రతినిధులను పంపవలసినదని కమ్యూనిస్టులకు విజ్ఞప్తి చేశారు.

బలాన్ని ఉపయోగించి అధికారం సంపాదించే ప్రయత్నాలు మానుమని ప్రభుత్వం ఇటీవలలోనే కమ్యూనిస్టులను కోరివున్నది.

వీట్‌నామ్ సమరం

సైగాన్, జూన్ 2: ఫ్రెంచ్ నామ్ సైన్యాలన్నీ శత్రువును పూర్తిగా నిరోధించమని కోరుతూ వీట్‌నామ్ అధ్యక్షుడు హూచిమిన్, ఆనామిస్ రేడియో 'బాచ్ మాయ్'లో విజ్ఞప్తిచేశాడు ఈ సైన్యంలో ప్రస్తుతం ఒకలక్షమంది వున్నారు.

సైదీలను దయా దాక్షిణ్యాలతో చూడమనీ, ప్రజలకు రక్షణ సహాయాల్ని ఇవ్వమనీ హూచిమిన్ కోరాడు. "కామ్రేడ్స్, క్రమశిక్షణను పూర్తిగా అనుసరించండి. శత్రువు అన్నిచోట్ల వున్నట్లుగానే వ్యవహరించండి" అని తన విజ్ఞప్తిని పూర్తి చేశాడు.

పాతమిలిటరీ కార్డ్ల నిషేధం

జీప్ కార్డ్లు కానీ, మరే విధమైన మిలిటరీ కార్డ్లనుగాని ఇతరులు ఒక నెలరోజుల పాటు లాహోరు జిల్లాలో ఉపయోగించటానికి వీలులేదని నిషేధిస్తూ జిల్లా మేజస్ట్రేటు ఈ వేళ ఉత్తరువు చేశాడు. ఐతే ఈ కిందిరంగులతో పేయింట్ చేయబడినే ఈ నిషేధంలేదు: లేత ఆకుపచ్చ, లేత నీలం, తెలుపు, క్రీంరంగులు.

బ్రిటిష్ ప్రభుత్వ పథకం

లండన్ రాజకీయవర్గాల అభిప్రాయం

లండన్, జూన్ 2: "యావద్భారత దేశానికి సంబంధించిన ప్రధానశాఖల నిర్వహణ విషయంలో సరిసమానమైన బాధ్యతను కల్పించి హిందూస్థాన్, పాకిస్థాన్ ప్రాంతాలకు రెండు ప్రభుత్వాల నేర్పర్పడం, అధికారాన్ని సంపూర్ణంగా యీ ద్వివిధ ప్రభుత్వాలకు ఒప్పగింతచేసే యీ మధ్యకాలంలో, హిందూస్థాన్, పాకిస్థాన్ ప్రభుత్వాలకు అధినివేశ ప్రతిపత్తిని కల్పించడం;—యిది బ్రిటిషు ప్రభుత్వ పథకం సారాంశం. నాయకులతో సైప్రాయి సమావేశం జయప్రదంగా ముగిస్తే, తరువాత చర్చింపబడవలసిన పథకం యిదే" అని రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైట్ వ్రాస్తున్నాడు.

అధికారదత్తత పూర్తియైన పిమ్మట, బ్రిటిషు సామ్రాజ్యంలో ఉండేది లేక విడిపోయేది నిర్ణయించుకొనే సంపూర్ణమైన స్వేచ్ఛ భారతదేశానికి ఉంటుంది. ఈ స్వేచ్ఛను బ్రిటిషుప్రభుత్వ పథకం యే విధంగాను అవరోధించదు.

ఇలా ఊహించినప్రకారమే బ్రిటిషు ప్రభుత్వపథకం బహిర్గత మైనట్లయితే, యావద్భారతదేశానికి సంబంధించినసమష్టి విషయాలపై హిందూస్థాన్ పాకిస్థాన్ ప్రభుత్వాలు జరిపే సంయుక్త సమాలోచనలకు, యీ మధ్యకాలంలో గవర్నరుజనరలే అధ్యక్షతవహిస్తాడని రాజకీయవర్గాల వారు భావిస్తున్నారు. అధికారదత్తతతో పాటు, సంస్థానాలపై బ్రిటిషు సార్వభౌమత్వంకూడా అంతరిస్తుంది. కాని స్వదేశ సంస్థానాలకు బ్రిటన్‌కు మధ్య వ్యక్తిగతంగా క్రొత్త సంధిబంధబడబడికలు కుదరడానికి అవకాశం లేకపోలేదు. ఈ విషయంలో స్వదేశ సంస్థానాలు త్వరలో బ్రిటన్‌తో సంధి రాయబారాలు ప్రారంభిస్తాయనడంలో సందేహమేమీలేదు.

ఉభయభారత ప్రభుత్వాలకు (పాకిస్థాన్ హిందూస్థాన్) అధికారం పూర్తిగా దత్తంచేయబడే యీ మధ్యకాలంలో అధినివేశ ప్రతిపత్తి కల్పించబడుతుందని యీ ఉదయం రాయిటర్ విలేఖరి ఢిల్లీ నుంచి పంపినవార్తను యిక్కడి రాజకీయ వర్గాలు ఎక్కువ శ్రద్ధతో పరికిస్తున్నాయి: భారతరాజ్యాంగ సమాలోచనలలో యీ అధినివేశప్రతిపత్తిగూడా ఒక చర్చనీయాంశం కాగలదని యీ వర్గాలు భావిస్తున్నాయి. నిజానికి బ్రిటిషు ప్రభుత్వ పథకంలో యీ అధినివేశ ప్రతిపత్తిగూడా ఒక అంశంగా ఉదాహరింపబడింది. కాని సమాలోచనలలో యే సందర్భాన్ని పురస్కరించుకొని యిది చర్చనీయాంశంగా పరిణమిస్తుందో యీ వర్గాలు ఊహించలేకుండా ఉన్నాయి. బ్రిటిషు మంత్రివర్గ నిపుణులతో సంప్రదింపులు ముగించుకొని చైప్రాయి భారతదేశానికి తిరిగివచ్చిన తదుపరే, యీ అధినివేశప్రతిపత్తి ప్రభుత్వ పథకంలో ఉదాహృతమైందని అభిజ్ఞవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

1918 జూన్, యీ లోగానే బ్రిటిషు ప్రభుత్వం భారతదేశంనుంచి వైదొలగిపోనున్నదని యిటీవల ఒక వదంతి బయలుదేరింది. కాని పరిస్థితి సమగ్రంగా బయటపడేటంతవరకూ ప్రస్తుతానికి దేనీ చెప్పలేము. ఈ క్షణం మొదలుకొని అధికారదత్తతకు సంబంధించిన యేర్పాట్లు త్వరత్వరగా పూర్తిఅవడంమీదనే, 1948 జూన్ కంటె ముందుగా బ్రిటన్ భారతదేశం నుంచి వైదొలగిపోవడం ఆధారపడి ఉంటుంది. తన తదనంతరం భారత పరిపాలనాధికారబాధ్యతలను నిర్వహించే ప్రభుత్వాలు, రాష్ట్రాలలోని ప్రజాప్రతినిధుల అండతో, వీలైనంతత్వరగా యేర్పడాలని, యీ ప్రభుత్వాలకు అధికారాన్ని వప్పగింత పెట్టి తన బాధ్యతాన్ని చెల్లించుకోవాలని బ్రిటిష్ ప్రభుత్వం వాంఛిస్తోంది. భారతీయులు తమంతతామే ఒక సమాధానానికి వచ్చినట్లయితే- యీ సమాధానం తమలో తాము అంగీకారానికి రాకుండా విడిపోవడానికి సంబంధించినదేయైనా లోగడ నిర్ణీతమైన గడువులోగానే బ్రిటన్, భారతదేశంనుండి తరలిపోయేటట్లుచేసే విషయంలో భారతీయులుమధ్యవర్తులుగావ్యవహరించవచ్చు. ప్రస్తుతపు తేర్పాట్లనుబట్టి ఢిల్లీ సమావేశంలోజరిగే ముఖ్య నిర్ణయాలను రేపు ప్రపంచం తెలుసుకోగలదు. బ్రిటిషు ప్రభుత్వ పథకాన్ని అధికారికంగా వెల్లడిస్తూ రేపు సాయంత్రం 7 గంటలప చైప్రాయి బ్రాడ్‌కాస్టు ప్రసంగం చేస్తాడు. అదే సమయంలో కామన్సు సభలో ప్రధాని ఆట్లీ లార్డ్సుసభలో ఇండియా కార్యదర్శి లార్డు లిస్టోవెల్ ప్రకటనలు చేస్తారు.

చైనా విద్యార్థుల నిర్ణయం

షాంఘై, జూన్ 2: ఈ రోజు జరపదలచిన సమ్మెను చైనా విద్యార్థులు విరమించుకున్నట్లు ప్రకటిస్తున్నారు. అంతర్యుద్ధ విరమణ కోసం యథాప్రకారం ప్రదర్శనలు సాగిస్తునే వుంటారట.

ప్రతిసంస్థానమూ ఏదోపరిషత్తులో చేరిపోవలెను

బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి

న్యూఢిల్లీ, జూన్ 2: నరేంద్రమండలి అధ్యక్షుపదవికి తాను రాజీనామా ఇవ్వడానికి తీర్మానించుకున్నానని భోపాలు నవాబుగారు రాజప్రతినిధికి తెలియజేసినట్లు వినవస్తోంది. సాధ్యమైనంత త్వరలో తనకీ పదవినుంచి విడుదల లభించేటట్లు చూడవలసిందనికూడా ఆయన రాజప్రతినిధికి విన్నవించాడట.

రాజకీయ పరిస్థితిని సమీక్ష చేయడానికి నరేంద్రమండలి స్థాయి సంఘం రేపు 4 వ తేదీన సమావేశం కావలసియున్నది. నూతన రాజ్యాంగ వ్యవస్థలో భారత సంస్థానాలు ఆక్రమించవలసిన స్థానమేమిటి? వాటి భవిష్యత్ స్థితిగతులేమిటి? అన్ని విషయం గురించి బ్రిటిషు ప్రభుత్వంయొక్క అభిప్రాయ నిర్ణయాలను తెలియజేయడానికి రాజప్రతినిధి రేపు పార్లమెంటు ప్రతినిధులనందరినీ సమావేశపరచబోతున్నాడు. అమాత్యత్రయ పథకానికి భారతీయ నాయకులు అంగీకరించని పక్షంలో బ్రిటిష్ ప్రభుత్వం దానికి ప్రత్యామ్నాయ పథకంకూడా ఇంకొకటి తయారుచేసి ఉంచింది. అయితే, ఈ కొత్త పథకంవల్ల సంస్థానాలకు సంబంధించినంవరకు పరిస్థితిలో ఈ మధ్యాత్రమైనా మార్పురాదనీ, సంస్థానాలమీద తమకున్న సార్వభౌమాధికారాన్ని వదులుకుంటామని తాము లోగడ కావించిన నిర్ణయానికి బ్రిటిష్ ప్రభుత్వం ఇప్పటికీ కట్టుబడేఉన్నదనీ తెలుస్తున్నది. అయితే సంస్థానాలన్నింటినీ రెండు రాజ్యాంగ పరిషత్తులలోనూ ఏదో ఒకదాంట్లో తప్పకుండా పాల్గొనేట్లు చేయడానికే బ్రిటిష్ ప్రభుత్వం తన యావత్తు పలుకుబడిని వినియోగిస్తుందనీ, వీలైనంతవరకూ ప్రతిసంస్థానము సైద్ధాంతికంగా తనకు సమీపానఉన్న రాజ్యాంగ పరిషత్తులోనే చేరిపోవడం ఉత్తమమైన పద్ధతిఅని బ్రిటిషు ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదనికూడా తెలుస్తున్నది. ఈ విషయంలో బ్రిటిషు ప్రభుత్వంయొక్క సలహా నరేంద్రులు పాటించని పక్షంలో తాము సంస్థానాలతో మిలిటరీ ఒడంబడికలుగాని వాణిజ్య ఒడంబడికలుగాని చేసుకోమనీ, సంస్థానాలకు ముప్పుమందు ఏమి ప్రమాదం వాటిల్లినా వానికి పూర్తిగా వారే బాధ్యత వహించవలసిఉంటుందనీ సంస్థానాధిపతులకు విస్పష్టపరచబడమౌతుందనికూడా తెలుస్తున్నది. అదీగాక ఇలా ఒంటరిగా నిలపడగోరే సంస్థానాల స్వతంత్రహోదాను ప్రపంచంలో ఎవ్వరూ గుర్తించక పోవచ్చుననీ, తమ సలహాను నిరాకరించే సంస్థానాలకు తాము చివరికి ఈ విషయంలోకూడా తోడ్పడేది లేదనీ బ్రిటిషు ప్రభుత్వం విశదీకరించవచ్చునని తెలుస్తోంది. ఇట్టి పరిస్థితులలోకూడా కొన్ని సంస్థానాలు యూనియన్‌తో కలవకుండా స్వాతంత్ర్యంప్రకటించుకోడం జరగవచ్చుననీ, సంస్థానవర్గాలు అభిప్రాయపడుతున్నవి. ఇటువంటిది జరగడం పూర్తిగా అసంభవం కాదని వారి ఉద్దేశ్యం. ఈ విషయాన్ని గురించి ఒక ప్రముఖ కాంగ్రెసు నాయకుడు ఇలా వ్యాఖ్యానించాడు:—ఏ సంస్థానమైనా ఈ విధంగా గనుక స్వాతంత్ర్యమే ప్రకటించుకోడం జరిగితే, అది అనతికాలంలోనే ఒక్కటుపాకి అయినా పేల్చనవసరం లేకుండా పతనమై పోవడం తథ్యం. సంస్థానంలోదు నివసించే ప్రజల ఒత్తిడివల్లనూ, వెలుపలినుండి తగిలే ఆర్థిక ఒత్తిడివల్లనూ, సంస్థానం నిర్మించుకున్న ప్రాకారాలు కూలిపోక తప్పవు; అది సుల్లీ ఎలాగు మిగతావారితో చేరిపోక తప్పదు. కాబట్టి ఏ సంస్థానం అయినా తొందరపడి స్వాతంత్ర్యం ప్రకటించుకుండా ఉంటే, అది పట్టి పుల్లయి వేమూరమే అవుతుంది."

ఇప్పటివరకూ రాజ్యాంగ పరిషత్తులో చేరని ఆయా సంస్థానాలు అన్నీ ఇకముందు ఏదో ఒక రాజ్యాంగ పరిషత్తులో చేరిపోతవని సర్వ సాధారణంగా విశ్వసించవచ్చునని బ్రిటిషు ప్రభుత్వం అవలంబిస్తున్న ఈవైఖరిని బట్టిచూడగా, చివరికి పెద్ద పెద్ద సంస్థానాలు కూడా ఏకాకిగా ఉండడం అసంభవమనే తోస్తున్నది.

ఇండియనూ, సయాంలకు స్విస్ రాయబారులు

బెర్న్, జూన్ 2: సయాము భారతదేశాల్లో స్విస్ రాయబార్ల నేర్పాటు చేయవలసినదిగా పార్లమెంటును అడగటానికి స్విస్ ఫెడరల్ కౌన్సిల్ ఈ వేళ నిశ్చయించుకున్నది. వచ్చే జూన్ లో భారతదేశానికి పూర్తిస్వాతంత్ర్య మివ్వటానికి బ్రిటన్ అంగీకరించటంచేత అక్కడి కిరంగా ఒక రాజకీయ ప్రతినిధిని నియమించవలసిన అవసరం వచ్చినట్లుగా భావిస్తున్నారు.

సైన్యం నిష్పాక్షికంగా వుండడం అవసరం

లాహోరు సేనాధిపతి హెచ్చరిక

లాహోరు, జూన్ 2: పశుబలాన్నీ, అరాచకాన్నీ మన మెదుర్కోవాలి. ప్రతి సైనికుడు కూడా ఈ విషయంలో నిష్పాక్షికంగా ప్రవర్తించవలసినదని లాహోరు ప్రాంతంలోని సైనికాధికారి మేజర్ జనరల్ బ్రూస్, ఈ వేళ సైన్యానికిచ్చిన ప్రత్యేక సందేశంలో అన్నాడు.

వివరాలు: పంజాబుకు అదనపు సైన్యాలుకూడా తీసుకురాబడ్డని గనుక భారతరాజకీయ సమస్యలను గురించి నిర్ణయము చేసినప్పుడు అరాజకం ప్రబలకుండాచేసి ప్రభుత్వానికి తోడ్పడవలసిన విధి సైన్యానికి ఉన్నది. సైన్యము నేది ఒక నిష్పాక్షికమైన వ్యవస్థ. కాబట్టి మన మేపక్షం అవలంబించకూడదు. ఈ విషయంలో నార్తర్న్ కమాండు అధికారి చెప్పిన మాటలను జ్ఞప్తికి తెస్తాను. ఈ కల్లోలాల్లో హింసకు గురియైన వారిని గాని హింసకు కారకులైనవారిని గాని చూచినప్పుడు మీరు మీ వ్యక్తిగత భావాలకు చోటు నివ్వకూడదు. మీరు చేయవలసినది దుష్టుల్ని శిక్షించటమూ, ఆపదల్లోవున్న బలహీనులను కాపాడటమూ. న్యాయాన్ని స్థాపించటమే మీ ప్రయోజనం. ప్రతిజ్ఞ కారు. కేవల నిష్పాక్షిక ప్రవర్తనవల్లనే మీరు ప్రజామోదాన్ని పొందగలుగుతారు."

ముస్లింలీగు కౌన్సిలు అత్యవసర సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 2: ఇవాళ అ. భా. ముస్లింలీగు కార్యవర్గం సాయంత్రం 6 గంటలకు మళ్లీ ఒక పర్యాయం సమావేశ మైంది; సమావేశం 2 గం. 45 ని. సేపు జరిగింది.

ప్రొద్దున భారతీయ నాయకుల సమావేశంలో రాజప్రతినిధి వెల్లడించిన బ్రిటిషు ప్రభుత్వ పథకాన్ని పురస్కరించుకొని లీగు కార్యవర్గం ఈ సమావేశంలో ఇంకా కొంతదూరం సమాలోచనలు జరిపింది.

ఐ. ఐ. చుంద్రిగర్, మహమ్మదాబాద్ వాస్తవ్యులైన అమీర్ అహ్మద్ ఖాన్‌గారలు కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

కార్యవర్గం మళ్లీ జూన్ 4 వ తేదీన సాయంత్రం 6 గంటలకు సమావేశమౌతుంది.

అధికారదత్తతను గురించిన బ్రిటిషు ప్రభుత్వ ప్రకటనపై సమాలోచనలు జరిపే నిమిత్తం జూన్ 9 వ తేదీన ఢిల్లీలో అ. భా. ముస్లింలీగు అత్యవసర సమావేశం జరుపబడుతుందని, ముస్లింలీగు కార్యదర్శి అయిన లియాకత్ అలీఖాన్‌గారు నేడొక ప్రకటన చేశారు.

మాస్టర్ తారాసింగు ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 2: 'లీజాబ్‌నదిని హద్దుగా పెట్టుకొని పంజాబును విభజింపవలెను. ఇట్లు చేసినయెడల సిక్కులకు న్యాయము జరుగును; సిక్కులలో అధిక భాగము తూర్పు పంజాబులో చేరు అవకాశము కలుగును. ఇట్లు కానియెడల సిక్కు సమస్య పరిష్కారము కాకుండ నిలిచిపోవును' అని శిరోమణి అకాలీదళ్, పాంథిక్ బోర్డుల సమష్టి సభా నంతరము సిక్కు నాయకుడగు మాస్టర్ తారాసింగు గారు ప్రకటించిరి.

భారత రాజకీయ సమస్యా పరిష్కార మార్గంగా భారతదేశమునకు అధినివేశప్రతిపత్తి నొసంగ నిశ్చయించినను వార్తను ఆయన దృష్టికి తీసికొనిరాగా 'ఇట్టి విషయము లన్నిటియందును మేము కాంగ్రెస్ నాయకత్వమును శిరసా వహించెదము' అని మాస్టర్ తారాసింగుగారు చెప్పిరి.

(యు. ప్రె.)

సరిహద్దురాష్ట్రస్థితి

పెషావరు, మే 31: సరిహద్దురాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో ఇలా తెలియజేస్తోంది.

నిన్న కోహాట్ రైల్వేస్టేషను దగ్గర మందుగుండు సామానులున్న ఒక రైలు పెట్టెకు నిప్పు అంటుకున్నది. ఆరైల్లో జేరా ఇస్మాయిల్‌ఖాన్, జిల్లాలో సాయుధాయుధ జరిమానాల వసూలుమిత్తం సైనికులూ పోలీసులూ కలిసిన పటాలంఒకటి ప్రయాణంచేస్తోంది. పెషావర్ జిల్లాల్లో పీర్పాదగ్గర 84 నెంబరు పాసెంజరు రైలుమీద రాళ్లురువ్వారు.

విదేశాలతో ఫిలిప్పీన్ ఒడంబడికలు

లండన్, జూన్ 2: పరస్పర సుహృద్భావాన్ని కలిగివుండటానికి, సహాయం చేసుకొనటానికి బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్సులతో ఫిలిప్పైను రిపబ్లిక్ త్రైపాక్షికంగా ఒకంబడికలు చేసుకోబోతున్నదని ఉపాధ్యక్షుడు ఎల్పిడియోక్విరినో తెలియజేశాడు.

ప్రపంచ పరిస్థితిపై పోప్ ప్రసంగం

లండన్, జూన్ 2: వాటికన్ రేడియోలో పోప్ ప్రపంచ పరిస్థితిపై యిలా మాట్లాడారు. "హింసను, కల్లోలాన్ని నిర్మూలించి న్యాయాన్ని శాంతిని నెలకొల్పాలి", "నైతిక, ఆర్థిక ఆదర్శాలతో సామాజిక వ్యవస్థను నిర్మించాలి." "యుద్ధకాలపు గాయములు ఇంకనూ మానలేదు. నిజానికి అవి చాల పెద్దవిగానే యున్నవి. విజయవంతములైన దేశములు ఆయుధాభివృద్ధిని ఎట్లు సహింపగలవు? అక్షుధార లతో సర్వనాశనముతో వారి రక్షణ జరుగగలదా? కుటుంబముల ముఖ్యముగా యువకుల శ్రేయస్సు ప్రథమమున గమనింపబడవలెను. అన్ని మూలలనుండి వారిని గురించి హృదయ విదారకమైన వార్తలు చేరుచున్నవి. పొరపాట్లవల్ల, అపోహలవల్ల వారి జీవితములు నాశనమగుచున్నవి. మనము ఎంతో ఉత్కృష్టదశలో పెట్టవలెననుకొను ఈ ప్రపంచము ఇంత అగాధములో పడిపోవుట ఎంత విచారకరము! దేవునిలో విశ్వాసముంచి, ప్రపంచములోని విశ్వాసపాత్రులకు మన అంజలినిత్తము." "సిద్ధాంతములను గురించిన అసమానములు హృదయములో నిశ్చయతకు తావీయవు. మన మూలసిద్ధాంతములు సహకారము, సంపూర్ణసామాజికన్యాయము, దైవికశక్తులకు ప్రేమ, ఆశ, ప్రపంచమున వీచును. ఆ వాయువుల పీల్చినవాడే మనము అసమానమైన బాటపై నిశ్చలబుద్ధితో నడవగలము.

కోట్లకొలది ప్రజలు నిరంకుశాధికారముక్రింద మ్రగ్గుచున్నారు.

వారి గృహములకు, ఆస్థులకు, స్వేచ్ఛకు, మర్యాదకు దినదిన గండమే. వారి హృదయములోని ఆశలు ధైర్యకణములు, ఆశాజ్యోతులు అంతరించిపోవుచున్నవి.

రానున్న నెలలలోని సంఘటనలపై చరిత్ర నిర్మింపబడగలదు. ముందు తరముల వారి నిందాపాత్రములగు అశాంతి, కల్లోల పంకిలములందు జిక్కుకొని క్రమాభివృద్ధి జెందు సంకటములను కల్పించుకొందుమా? లేక వారి ప్రశంసాపాత్రముగ ఉజ్వలిత సర్వమానవ సౌభ్రాతృత్వమునకు దారితీయదుమో ఆ సంఘటనలలో తేలిపోవును.

యూరపునందంతటా వర్ణనాతీతమైన ఘోర పరిస్థితులు ఇంకనూ జరుగుచున్నట్లు చెప్పి "ఇంకనూ, ఈ యుద్ధము తర్వాత కూడా ప్రపంచమునందలి నాయకులు అవకాశములను జారవిడువకున్నచో మామూలు పరిస్థితులు ఏర్పడరావచ్చు"నని ఆయన చెప్పాడు. ఆయన ఇంకా యిలా అన్నాడు. ప్రజాస్వామిక సిద్ధాంతాలకు ఆచరణకువున్న అగాధములుగా ప్రజాస్వామిక పద్ధతిపైనకే చాలమందికి విశ్వాసం పోతున్నది." "ఈ క్షణంలో మన

చిల్లరవస్త్ర వ్యాపారులు

పరిశ్రమలమంత్రికి విజ్ఞప్తి

చెన్నపురి, జూన్ 3: చెన్నపురి చిల్లరవస్త్రవ్యాపారుల సంఘం నిన్న సాయంకాలం పారిశ్రామికశాఖామంత్రి శ్రీమాలాపార్థసారథిరామరెడ్డిగారికి విందు చేసి, వాణిజ్యనిర్బంధాలను పూర్తిగా తొలగించవలసిందనీ, తొలగించుటకు వ్యవధిపట్టినట్లయితే కనీసం ధరల స్థిరీకరణ విధానమును రద్దుపరచవలసిందనీ విజ్ఞప్తి చేసిరి.

మద్రాసురాష్ట్రమునకు నిర్ణయింపబడిన మరకదుళ్ల విషయమై పూర్వప్రభుత్వవిధానమును మార్చి స్వీకరించినందుకు నూతన ప్రభుత్వమునకు, ముఖ్యముగా పారిశ్రామికశాఖామంత్రి కీర్తిపాత్రత నలిబుచ్చుచూ, వ్యాపారములో అనుభవంగల మంత్రి సీతారామరెడ్డిగారు వ్యాపారస్థులను సర్వవిధములా కాపాడగలరని తమ విశ్వాసమును వెలిబుచ్చిరి.

వస్త్రపంపకానికై చెన్నపురిలో నిర్మించబడిన కమిటీలో చిల్లవస్త్రవ్యాపారుల సంఘమునకు ప్రాతినిధ్యం కల్పించవలసిందని కోరిరి.

ప్రస్తుతం మిల్లుగుడ్డలో రేషన్ కార్డులు గలవారందరూ సన్నగుడ్డనుమాత్రమే కొని ముతకగుడ్డను వదిలివేయుచున్నందువల్ల చాలా ముతకగుడ్డ నిలవఉండి పోయిందనీ, ముతకగుడ్డపై రేషనింగు తొలగించవలసిందనీ విజ్ఞప్తి చేసిరి.

విజ్ఞప్తికి సమాధానముగా వస్త్రోత్పత్తి దిగుమతులు బాగా పెరిగినప్పుడుగాని కంట్రోల్, రేషనింగు తొలగించుటకు సాధ్యపడదని, కంట్రోల్ వల్ల చిన్న వ్యాపారస్థులు యుద్ధకాలంలో కాపాడబడినారనీ మంత్రిగారు చెప్పిరి.

ముతక వస్త్రంపై రేషనింగు తొలగించుటగాని, సన్నవస్త్రం కొంతభాగం ముతకగుడ్డ కొంతభాగం విధిగా తీసుకోవాలని నిర్బంధించడంగాని ఇప్పుడు సాధ్యమని మంత్రిగారు చెప్పిరి.

చెన్నపురి వస్త్రపంపక సలహాసంఘంలో ప్రాతినిధ్యం చెన్నపురి చిల్లరవస్త్రవ్యాపారులకు ఇవ్వ నవసరంలేదని చెప్పిరి. విదేశాలనుంచి దిగుమతి అవుతున్న వస్త్రంలో కొన్ని రకాలపై కంట్రోల్ లేదనీ, మిగతా రకాలపై రేషనింగు, కంట్రోల్ తొలగించు విషయమై పరిస్థితులను బట్టి ఎప్పటికప్పుడు విచారించుటకు ఒక సంఘం నిర్మించబడిందనీ చెప్పిరి.

తరువాత కంట్రోల్‌ను జయప్రదంగా నిర్వహించుటకు చాటువర్తకాన్ని నిర్మూలమొనరించుటకు ప్రభుత్వానికి వర్తకులు సహాయపడవలెనని మంత్రిగారు విజ్ఞప్తి చేసిరి.

హిందూస్తానీ ప్రచారక శిక్షణ కళాశాల

చెన్నపురి, జూన్ 2: హిందీలో రాష్ట్రభాషా విశారద పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి హిందీ అధ్యాపక శిక్షణ నిచ్చేనిమిత్తం దక్షిణ భారత హిందూస్తానీ ప్రచార సభవారు ఒక ప్రత్యేక కళాశాలను 1947 జూలై 1 మొదలు మూడు మాసాలు మద్రాసులో ఒక కళాశాలను నడప నిశ్చయించినారు. శిక్షణ పొంద దలిచినవారు జూన్ 15 లోగా చెన్నపురి హిందూస్తానీ ప్రచారసభ కార్యదర్శికి దరఖాస్తులు పంపవలెను.

రాష్ట్రభాషా ప్రాధాన్యం

ఉదకమండలం, మే 31: నిన్న నీలగిరి జిల్లా హిందీప్రచారసభ వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ మదరాసు మాజీ ప్రధాని ప్రకాశంగారు ఇట్లా అన్నారు.

"హిందూస్థానీ మన దేశంలో రాజభాషగా న్యాయస్థాన భాషగా వ్యవహారంలోకి వస్తుంది. కాబట్టి దక్షిణ భారతీయులందరూ దాన్ని తప్పకుండా అధ్యయనించాలి. ఈ ఉద్యమంలో మహాత్మా గాంధి చేసిన కృషి చాలాప్రశంసనీయం."

హైదరాబాదులో హర్తాలు

హైదరాబాదు, జూన్ 1: సర్ మీర్జా ఇస్మాయిల్ రేపు భారతనాయకులకూ వైస్రాయికీ జరిగే సమావేశ సందర్భంలో హైదరాబాదుకు ప్రాతినిధ్యం వహించగూడదన్న మజ్లిస్ ఇత్తేహాదుల్ ముసల్మాన్ సంఘంవారి ఆదేశానుసారంగా ఇచ్చట ముస్లిందుకాణాలవారందరూ హర్తాలు జరిపారు. హర్తాలు ఏమీ సంఘర్షణలు లేకుండా ప్రశాంతంగానే జరిగినట్లు తెలుస్తోంది.

అంతర్జాతీయ రైల్వేకాంగ్రెస్

న్యూఢిల్లీ, జూన్ 2: జూన్ చివరి వారంలో లూసెర్న్ (స్విట్జర్లాండు)లో జరగనున్న అంతర్జాతీయ రైల్వే కాంగ్రెసుకు భారతప్రభుత్వం ప్రతినిధి వర్గాన్ని నియమించింది. దీనికి రైల్వేశాఖలో ఉద్యోగుల శాఖాసభ్యుడైన జస్టిస్ ఎ. ఖాన్ నాయకుడు. ఈ వర్గంలో అరుగురు భారతీయులు ముగ్గురు యూరోపియనులు సభ్యులుగా వుంటారు.

ప్రాతిపదిక విద్యా ప్రాధాన్యము

విద్యామంత్రి ఉద్బోధ

చెన్నపురి, జూన్ 3: దక్షిణ మద్రాసు ప్రాథమిక ఉపాధ్యాయ సంఘము వారే ర్పరచిన నూలువడుకు ప్రదర్శనమును దర్శించి అనంతరము ప్రెసిడెన్సీ కాలేజి హాలులో జరిగిన సభలో విద్యాశాఖామంత్రి గౌ॥ అవినాశలింగంగారు ఉపాధ్యాయులు ప్రాతిపదిక విద్యా విధానమునందు హెచ్చు శ్రద్ధను గనుపరచవలెనని ఉద్బోధించిరి.

శిక్షణకేంద్ర నివేదికను కార్యదర్శి గణేశన్‌గారు చదివినమీదట విద్యాశాఖామాత్యులు అవినాశ లింగంగారు ఇట్లు చెప్పిరి:

ఈ కేంద్రమున ఉపాధ్యాయులు, శిక్షితులు చూపుచున్న ఉత్సాహమును ప్రశంసించుచున్నాను. ప్రాతిపదిక విద్యా విధానమునందు ముందు చర్యతీసుకొన్నది నీవారు ప్రభుత్వమే గావచ్చును. కాని మద్రాసు రాష్ట్రము ఒకసారి ఇందు ప్రవేశము చూపించిన ఇక దానిని ఆపువారు ఉండరని నా విశ్వాసము.

నూలు వడుకుట నేర్చుకున్నంత మాత్రమున చాలదు. తద్వారా, పరిశ్రమ ద్వారా ప్రాతిపదిక విద్యను విద్యార్థులకు బోధించవలెను. ప్రతిపాఠశాలలోను ప్రాతిపదిక ద్యనుని ప్రారంభించుటకు నిశ్చయించితిని. పెరాయినాయకన్ పాలెం చుట్టుపట్లగ్రామములనీ ఏటికిఎన్ను కొంటిమి. వినయాశ్రమంలో తర్ఫీదుపొందుచున్న ఉపాధ్యాయుల శిక్షణఅయినచో అక్కడ కొన్ని పాఠశాలలో దీనిని ప్రారంభింపవచ్చును. శాస్త్రము నందును, ఆచరణనందును మీరు సిద్ధహస్తులు కావలయును. ఉపాధ్యాయులకు కొంత సహాయము చెయ్యవలెనని ప్రభుత్వము వారు నిర్ధారించిరి. భగవంతుడు మేలుచేసిన సాధ్యమైనంతవరకు చేసితీరగలము.

ప్రభుత్వము మరి మూడు శిక్షణకేంద్రములను ప్రారంభించుచున్నది. తమిళనాడు మలబారు దక్షిణ కెనరాలందు ఇవి ప్రారంభింపబడగలవు. సాధ్యమైనంతకాలమున ఈ ప్రాతిపదిక విద్యను వ్యాప్తిచేయుట ఈ ప్రభుత్వ ఉద్దేశ్యమైయున్నది.

వడ్రంగి, వడుకువాడు నేయువాడు, ఇతర పారిశ్రామికులు కలసి పనిచెయ్యవలెను. విద్యార్థులకు శాస్త్రజ్ఞానమును లభింప చెయ్యవలెను.

మీరందరూ సన్నద్ధులై ప్రాతిపదిక విద్యాబోధకులు కావలెను. ఈ మహాసంరంభము ప్రారంభమైనపుడు దీనిని జయప్రదమొనర్చవలెను.

డా॥ సుబ్బరాయన్‌గారు ఒక మాసమున ఈ శిక్షణ కేంద్రముల సందర్శనము గావించిన అభివృద్ధిని ప్రశంసించుచు ఉపాధ్యాయులు బాగాపాటుపడి ఉత్తమ ప్రమాణమును సాధించవలెననిరి.

డెప్టీ మేయరు టి. జి. లక్ష్మణస్వామి మొదల్యారుగారు ఉపాధ్యాయుల కోర్కెల ప్రభుత్వము మన్నించవలెననిరి. అభినందనములతో సభ ముగిసెను.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో ప్రభుత్వ విధానం

న్యూఢిల్లీ, జూన్ 2: భారత ప్రభుత్వంలో గనులు, విద్యుచ్ఛక్తి శాఖల సభ్యుడు సి. హెచ్. భాభా ఎలెక్ట్రికల్ కాన్ఫరెన్సుకు ఈ కింది సందేశాన్ని పంపిస్తూ 'విద్యుచ్ఛక్తి రాకధరలో ఉత్పత్తిచేసి ప్రజలకు అందించగలుగుతున్నామా, లేదా అనే మీరెప్పుడూ ఆలోచించాలి. అదే ప్రభుత్వ విధానం' అన్నాడు.

'దేశంలో 1946 సంవత్సరపు ఎలెక్ట్రిసిటీ సప్లయి బిల్లుసుగురించీ, విద్యుచ్ఛక్తిలో ప్రైవేటు వ్యాపారాన్ని గురించి ఎడ్వైజరీ బోర్డువారు ఇచ్చిన నివేదిక కొంతవరకు అసంతృప్తి కలిగించినట్లు తెలుస్తున్నది. ఇవన్నీ అపోహలమూలంగా కలిగినట్లు ఈ మధ్య బొంబాయి వెళ్లినప్పుడు తెలుసుకోగలిగాను. ఈ విషయంలో బ్రిటనులోని సెంట్రల్ ఎడ్వైజరీబోర్డుకు ఒక నిపుణుడి సహాయాన్నీ, ఒక పారిశ్రామిక నిపుణుడి సహాయాన్నీ మేము పొందగలిగాము. అభిజ్ఞులైన ప్రజాప్రతినిధులు కొందరూ, విద్యుచ్ఛక్తి పరిశ్రమల ప్రతినిధులు కొందరూ నా కార్యవర్గ ఉద్యోగులతో ఈ విషయాన్ని చర్చిస్తే పరిస్థితులు చక్కబడతవని నా విశ్వాసం."

ట్రీస్టిలోని ఇటాలియన్ ఆస్తులు

వాషింగ్టన్, జూన్ 2: యుగోస్లావు ఆక్రమణకిందవున్న ట్రీస్టీలో విలువగల ఇటాలియన్ ఆస్తులను తీసుకొని వెళ్లినందుకు అమెరికా తెలియజేసిన ఆక్షేపణను యుగోస్లావియా తిరస్కరించింది. ఆ ఆస్తులు ఫాసిస్టులవనీ, వాటి విషయములో అమెరికా తన ఆక్రమణ కిందవున్న భాగంలో అట్లానే వ్యవహరించిందనీ యుగోస్లావియా తెలియజేసింది.

అమృతసర్‌లో కల్లోలం

అమృతసర్, జూన్ 2: అమృతసర్‌లోని పరిస్థితి అదుపులోనున్నట్లు ఈ రోజు సాయంత్రం 6 గంటలకు ప్రకటించబడింది. నిన్న కత్రా కర్మసింగ్‌లో చెలరేగిన మంటలు ఒకడజను అగ్నిమాపక దళాలు, పన్నెండుగంటలు పనిచేసిన తర్వాత, ఒక 100 ఇండ్లు, కొట్లు పొట్టన పెట్టుకుని ఆరిపోయినవి. నష్టం, ఒకకోటి రూపాయలవరకు ఉంటుందట. సి. డి. డివిజన్ల పోలీసుస్టేషన్ల ప్రాంతంలో మళ్లా 24 గం. కర్ఫ్యూ ప్రవేశ పెట్టబడింది. అంటే ఆ ప్రాంతంలోవారు వరుసగా 36 గం. ఇండ్లలోనే వుండాలన్నమాట.

ఒక అగ్నిమాపకదళానికి వెండిన యిద్దరికి మంటలు అర్పుతుండగా దెబ్బలుతగిలాయి.

గతరాత్రి ఒక ప్రఖ్యాతిగాంచిన అడ్వకేటుగారి భవంతిఅంతా తగలడిపోయింది.

మూడురోజులనుంచి ఎక్కడా కత్తిపోట్లు జరుగలేదు. కాని ప్రజలుమాత్రం చాల భయభీతులైవున్నారు. చాలరోడ్లు అపాయకరంగా ఎంచబడుటచే, నగరం ఎడారిలావుంది.

పోస్టాఫీసు వీధులవెంట తపాలా బట్వాడా యింకను ప్రారంభింపలేదు. చాల ఆఫీసులు నామమాత్రంగా పనిచేస్తున్నాయి. మార్కెట్లు తెరువబడలేదు.

అదనపు మిలిటరీదళాలు పంపబడుచున్నవి.

అమృతసర్‌కు ఏడుమైళ్ళ దూరంలో వున్న భోర్ అనే గ్రామాన్ని తెల్లవారుఝామున మూడుగంటలకు నాయుధులైన దుండగీండ్రు ముట్టడించారు. తుపాకులు ఎక్కువగా కాల్చారు. గ్రామస్థులలో ఇద్దరు పురుషులు, ఒక స్త్రీ మరణించారు. ఏడుగురు గాయపడ్డారు. పోలీసులు తరువాత ఆగ్రామానికి వెళ్లి చాల పిస్తోలు గుళ్లను, చేతి ఫిరంగులను పట్టుకున్నారు.

అమృతసర్, జూన్ 2: లండన్ దండయాత్ర సమయంలో లండన్‌లోవున్న ఒక అధికారి అమృతసర్ పరిస్థితి అప్పటి లండన్ పరిస్థితికన్న విషమంగా వుందన్నాడు.

పూరంతా పర్యటించిన ఒక నాయకుడు గృహస్థులు ఇండ్లను వదలిపోతున్నారని, వద్దనిచెప్పిన తనమాటలు వారిమదికెక్కలేదని చెప్పాడు.

కచ్చాఖోటియాలో ప్రజలు ఒకరితో ఒకరు పోట్లాడుకొంటున్నారు. సాదిక్ గేటువద్ద మంటలు అర్పుటానికి అగ్నిమాపక దళాలు ప్రయత్నిస్తున్నాయి.

నగరకోత్వాల్ వెళ్ళటానికి, హాల్ బజారుకు పోగా అక్కడికూడా మంటలు కన్పించాయి.

జలియన్‌వాలాబాగ్ ప్రాంతంలో కూడా చాల ఇళ్లు తగలపెట్టబడినవి.

వివిధ ప్రాంతాలలో రక్షణ చర్యలు

రావల్పిండి, జూన్ 1: వైస్రాయిప్రకటనవలన కలిగే ఏమైనా విషమపరిస్థితుల నెదుర్కొనుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినవి. నగరంలోని కస్తీదళాలు హెచ్చు చేయబడినవి. పోలీసు సైనికగస్తీ రాత్రింబవళ్లు జరుచునేయున్నది.

బొంబాయి, జూన్ 2: బొంబాయి ప్రభుత్వ ప్రచురణశాఖాధికారి సోమవారం రాత్రి 11 గం॥ వరకు నగరం అంతా ప్రశాంతంగావుందనీ, అయినా సైనికదళాలు చాల జాగ్రత్తలో వున్నవనీ ప్రకటించాడు.

కరాచీ, జూన్ 2: లంచగొండితనం నేరారోపణ చేయబడ్డ పోలీసు ఇన్‌స్పెక్టరు నారాయణదాసుకు జకోబాబాద్ మేజస్ట్రేటు 2 సం॥ కఠినవరకం విధించాడు.

డేరాడూన్, జూన్ 2: జిల్లామేజస్ట్రేటు క్రిమినల్ ప్రొసీజర్ కోడు 144 సె. క్రింద ఆయుధములను ధరించుటను ఒకనెల వరకు నిషేధించాడు.

సిమ్లా, జూన్ 2: నెలరోజులు అమలులోవుండే ఉత్తరువుప్రకారం సభలు, వూరేగింపులు, ప్రదర్శనములు, పెరేడ్లు, డ్రిల్లు, సైనికసంబంధమైన కసరత్తు, ఆయుధధారణ సిమ్లా జిల్లా మేజస్ట్రేటు పంజాబు ప్రజారక్షణ చట్టంక్రింద నిషేధించారు.

ఢిల్లీ, జూన్ 2: ఢిల్లీ రాష్ట్రంలో ప్రజారక్షణ నిమిత్తం భారత ప్రభుత్వం వారు బొంబాయి ప్రజారక్షణ చట్టంలోని అధికారములవంటి అధికారములను రెండేండ్లు కాలంవరకు తీసుకున్నారు. ఈ చట్టంప్రకారం ఈ క్రింది అధికారాలు సంక్రమించాయి:

1. సమ్మేళనములు, పెరేడ్లు, డ్రిల్లు, అధికారుల యూనిఫారములవంటి యూనిఫారములను ధరించుట, ఆయుధములను ధరించుటను నిషేధించుట.

2. కత్తిపోటు పొడుచుటకు ప్రయత్నించువారికి ఉరిశిక్షగాని, ద్వీపాంతర వాస శిక్షగాని విధించుట.

3. మత కక్షల సంబంధమైన నేరములను విచారించుటకు ప్రత్యేక న్యాయస్థానములను నిర్మించుట మొదలైనవి.

లాహోర్, జూన్ 2: మాజీ మంత్రి చౌదరీ లాహిరీసింగ్ ఈరోజు గవర్నర్ జెంకిన్సును కలుసుకొని షర్‌గాం జిల్లాలోని పరిస్థితిని నివేదించాడు. లాహిరీ సింగ్ అంబాలా జిల్లా పర్యటించబోతున్నాడు.

బ్రిటీషువారి చిన్నట్రాక్టర్లు

మద్రాసురాష్ట్ర చిన్న కమతాలకు అవసరము

కన్నయ్యగారి విజ్ఞాపనము

లండన్, జూన్, 2: అంతర్జాతీయ వ్యవసాయ సమావేశానికి భారతదేశ ప్రతినిధుల కార్యదర్శిగా వెళ్లిన ఐ. కన్నయ్య మదరాసు రాష్ట్రములో ఉన్న చిన్న కమతాలకు ఉపయోగించేటందుకు గానూ చిన్న చిన్న ట్రాక్టర్లను మద్రాసు ప్రభుత్వమువారు దిగుమతిచేసుకోవలసిందని ఒక విజ్ఞాపనను తయారుచేస్తున్నాడు. బ్రిటిషువారి వ్యవసాయపరికరాల కర్మాగారాలను అన్నిటిని కన్నయ్య తిరిగిచూచి ఈ విధముగా చెప్పినాడు.

బ్రిటిషువారి చిన్న చిన్న ట్రాక్టర్లను చూచి ముచ్చటపడ్డాను. భారతదేశములో ఉన్న చిన్న చిన్న కమతాలకు ఈ ట్రాక్టర్లు ఎంతగానో పనికివస్తవి. ఇవి భారతదేశానికి లభ్యము అయ్యేట్లయితే ఆహారాన్ని సులభముగా ఎక్కువగా పండించవచ్చును."

కన్నయ్య ఇప్పుడు లండనులో ఉన్నాడు. ఈయన వ్యవసాయము విరివిగా చేస్తున్న ఆయా జిల్లాలలో సంచారముచేసి ఆయా కమతాలను స్వయముగా చూచినాడు. ఈయన బుధవారము నాడు మద్రాసు శాసనసభాధ్యక్షుడు కామన్సు సభాధ్యక్షునికి పంపించిన శుభసందేశాన్ని స్వయముగా అందచేస్తాడు. కన్నయ్య ఇక్కడినుంచి ఫ్రాంసు, స్విట్జర్లాండు, ఇటలీ మొదలయిన దేశాలకువెళ్లి అక్కడ యంత్రసహాయముతో భూములు ఏవిధముగా సాగుచేస్తున్నదీ స్వయముగా చూచి తెలుసుకొని భారతదేశము వెళ్లతలచినాడు.

బ్రిటిషు లేబరుపార్టీ సమావేశం

మాస్కో, జూన్ 1: సోవియటు కమ్యూనిస్టుపత్రిక ప్రవ్‌దా ఈ విధంగా వ్రాస్తోంది.

బ్రిటిషు లేబరుపార్టీ సమావేశం బ్రిటనులో సామాన్య ప్రజానీకానికీ బ్రిటిషు లేబరుపార్టీ నాయకులకూ ఉన్న భిన్నాభిప్రాయాలను సుస్పష్టంచేస్తోంది.

ఈ సమావేశంవల్ల బ్రిటను అవలంబిస్తున్న విదేశాంతరంగిక విధానాలలోని సమస్య లేవీ పరిష్కారం కాలేదు. ఈ సందర్భంలో కొందరి ఉపన్యాసాలు బ్రిటనును పరిపాలిస్తున్న వర్గంవారిని తీవ్రంగా హెచ్చరిస్తున్నాయి.

సరిహద్దురాష్ట్రంలో లీగ్ ఉద్యమ విరమణ సూచన

ఢిల్లీ, జూన్, 2:

సరిహద్దు రాష్ట్రంలో ఖైదీగావుండి, పెరోల్‌మీద లీగ్ హైకమాండుతో సంప్రదించటానికి ఢిల్లీ వచ్చిన సరిహద్దు రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షుడు సమీన్ జాన్‌ఖాన్ ప్రస్తుతపు రాజకీయ వాతావరణంవల్ల తొమ్మిదిరోజులలో సరిహద్దు రాష్ట్రంలో లీగ్ సత్యాగ్రహం మానివేయవచ్చునని చెప్పాడు.

ఈ సత్యాగ్రహం ఫిబ్రవరి 20 వ తేదీన సివిల్ స్వాతంత్ర్యము పొందుటకు, కాంగ్రెస్ మంత్రివర్గమును నిర్మూలించుటకు ప్రారంభించబడింది.

సుమారు 1 లక్షమంది లీగర్లు సత్యాగ్రహం చేశారు, 6 వేలమందికి శిక్షలు విధించబడినవి.

సత్యాగ్రహ విరమణానంతరం జిన్నాగారి పాకిస్థానులో సరిహద్దు పఠానులు చేరాలని ప్రచారం చేయాలని వీరి సంకల్పం. పఠానులలో నూటికి 90 మంది ఓట్లు లీగు పొందగలదని వీరి ఉద్దేశం. ప్రభుత్వం అప్పుడే చాలమంది రాజకీయ ఖైదీలను విడుదలచేయు ఉత్తర్వు యిచ్చిందనీ, సత్యాగ్రహ విరమణతో అందరినీ విడుదల చేస్తుందనీ సమీన్‌జాన్‌ఖాన్ అన్నాడు.

10 లక్షల వోల్టుల ఎక్స్‌రే యంత్రం

వాషింగ్టన్, జూన్, 2: రాచపురుగు చికిత్సలో ఉపయోగించే మిలియన్ వోల్టుల ఎక్స్‌రే యూనిట్ ఒకటి పంపవలసినదని కలకత్తాకేన్సర్ హాస్పిటలువారు జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీకి ఆర్డరు ఇచ్చారు. ఆస్పత్రి ప్రతినిధి డా॥ మిత్రా, ఈ పరికరాన్ని షికాగో యంత్రాలయంలో పరీక్షచేసిన తర్వాత దానిని పంపుతారు. వాషింగ్టన్ నుంచి షికాగో వెడుతూ డా॥ మిత్రా రాయిటర్ విలేఖరితో ఇలా అన్నాడు: మిలియన్ వోల్టుల పరికరాన్ని కలిగివున్న దేశం ఆసియాలోకల్లా భారతదేశం మొదటిది. ఇటువంటివి ప్రపంచమొత్తంలో ఎనిమిదో తొమ్మిదో వున్నై."

బ్రిటిష్ పథకం

(1 వ పేజి తరువాయి)

శాసనసభ సభ్యులందరినీ సమావేశపరచి వోట్లు తీసుకొంటారు; ఆ వోట్లద్వారా విభజనకు రాష్ట్రశాసనసభ సుముఖంగా వున్నదీ లేనిదీ తేలుస్తారు. ఆ తర్వాత శాసనసభలోని హిందూసభ్యులు, ముస్లిం సభ్యులు విడివిడిగా సమావేశమవుతారు. (పంజాబు, బెంగాలు రాష్ట్రాలలో) వీరు రాష్ట్రవిభజన సమస్యపై విడివిడిగా వోటు చేస్తారు. శాసనసభలోని యూరపియన్ సభ్యులు ఈ సమావేశాలలో పాల్గొనరు. ఈ రెండు రాష్ట్రాల విభజన విధానానికి సంబంధించిన వివరాలన్నిటినీ ఈ సెలాఖరులోపుగా నిర్ణయిస్తారని తెలుస్తున్నది. సరిహద్దు నిర్ణయ సంఘాలు, తదితర సంఘాలు మిగతా వివరాలను ఉత్తరోత్తరా తేల్చగలవు.

సరిహద్దురాష్ట్ర భవిష్యత్తును 'రిఫరెండం' ద్వారానే తేలుస్తారు. రెండు రాజ్యాంగపరిషత్తులలో దేనిలో చేరవలెననే సమస్యను 'చేరతాము' 'చేరము' అనే ముక్త సరిసమాధానాల ద్వారా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంటారు. ప్రస్తుతం పనిచేస్తున్న మంత్రివర్గానికి ఏ విధమైన భంగాన్ని కల్గించరని కూడా దృఢంగా తెలుస్తున్నది. వైస్రాయి యాజమాన్యం కిందనే 'రిఫరెండం' ద్వారా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంటారు. సరిహద్దు రాష్ట్రంలో ముస్లింలీగు ఉద్యమాన్ని కొన్ని రోజులలోనే విరమిస్తుందని కూడా తెలుస్తున్నది. ఏ రాజ్యాంగపరిషత్తులో చేరేదీ తెలుపాలిస్థానంకూడా ప్రజాస్వామ్య పద్ధతులలోనే నిర్ణయించుకుంటుంది.

వీటన్నిటినీబట్టి ప్రాంతీయవిభజన సమస్య త్వరలో తేలిపోగుందన్నమాట. సైన్యవిభజన, కేంద్రప్రభుత్వ ఆస్తులవిభజన అప్పులవిభజన, స్టర్లింగ్ బాకీల విభజన మొదలైన ముఖ్య సమస్యల పరిష్కారానికి కొంత వ్యవధిపడుతుంది; రాకపోకా సౌకర్యాల విభజనసమస్యకూడా ఇదేలాంటిది. వీటిని జాయంటుకమిషన్‌లద్వారా సాధ్యమైనంత త్వరలో తేలేస్తారు.

వీటన్నిటిలోను సైన్యసమస్య చాలా ప్రధానమైనది కాబట్టి, దాన్ని విభజించడమో, మానడమో ఉభయ అధినివేశ ప్రభుత్వాలూ నిర్ణయించుకోవలసి వుంటుంది. ఈసమస్యపై సత్వరనిర్ణయాలేమీ జరగవు. ఉభయ ప్రభుత్వాలూ బాకీ ఒక సైన్యాన్ని వుంచుకోడానికి నిర్ణయిస్తారని 'జాయింటుకంట్రోల్' ఏర్పాటు చేసుకొంటారనీ బ్రిటిషుప్రభుత్వంఆశయం.

బ్రిటిష్ ప్రకటనవల్ల శాంతి సంభవమా?

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, జూన్ 3: వైస్రాయి లార్డు మౌంటు బాటెన్ పథకం ఫలితంగా దేశంలో మత సామరస్యం యేర్పడి శాంతి వాతావరణం నెలకొనగలదా? అనే విషయం యిక్కడి వర్గాలలో చర్చనీయాంశంగాఉంది. ప్రస్తుతానికి మాత్రమే శాంతి యేర్పడుతుంది. అని మరో అభిప్రాయం గూడా యీ వర్గాలలో యేర్పడింది. సర్వ స్వతంత్రమైన పాకిస్థాన్ నిర్మాణానికి వైస్రాయి పథకం కేవలం తొలిఘట్టం మాత్రమేనని లీగువర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కలకత్తా నగరం పాకిస్థాన్‌కు దక్కకుండా చేసినందుకు లీగు పెద్దలు తీవ్రంగా గర్జిస్తున్నారు.

పోతేయిక కాంగ్రెసు విషయం. గాంధీజీ సోషలిస్టులు, కేవలం మైనారిటీ స్థాయిలోనే ఉన్నప్పటికి దేశంలో విభిన్న వ్యతిరేక శక్తులను సంఘటిత పర్చడంలో అజేయమైన శక్తి సంపన్నులు అని కాంగ్రెసు వారు అభిప్రాయ పడుతున్నారు. తనకు, తన పమ్యోగ్య భారతావని ఆదర్శానికి వ్యతిరేకంగా భారతీయుడు తిరిగి పోయాడని మహాత్మునికి తెలుసు. సంపూర్ణమైన యిష్టత లేకపోయినప్పటికి, కాంగ్రెసు సీనియర్ నాయకులు నిన్నటి సమావేశంలో వైస్రాయి నివేదించిన పథకాన్ని ఆమోదించారు. ఇంకా మే 16 వ తేదీ అమాత్యత్రయ ప్రకటనకు సమైక్య భారతావని ఆదర్శానికి యింకా కాంగ్రెసు అంటి పెట్టుకొనే ఉంది. పరిస్థితుల వత్తిడి ప్రాబల్యం మీదనే వైస్రాయి పథకానికి కాంగ్రెసు సమ్మతించ వలసి వచ్చింది. అనేమాదిరి, పంజాబు బెంగాలు రాష్ట్రాలను విభజించడం వల్ల ముస్లింలీగు సహించలేకుండ ఉంది. కాని పరిస్థితుల వత్తిడికి లోబడే మౌంటు బాటెన్ పథకాన్ని అంగీకరించింది. ఇక సిఖ్కుల విషయం వారిలో వారికి ఏకాభిప్రాయం లేనప్పటికి, చట్టపా సిఖ్కు సంస్థానాలనే అవరింపబడిన తూర్పు పంజాబు తమకు రావాలని కోరుకుంటూ, సిఖ్కులు స్వతంత్ర సిఖ్కిస్థాన్ సాధించుకొనే అవకాశం యింకా చెయిజారి పోలేదు.

ఈ దారుణ మతకలహజ్వాలలు, నిరంతర హత్యాకాండ సమసిపోయి, ఇక దేశంలో శాంతివాతావరణం యేర్పడగలదని, పౌర జీవితం యితమపూర్వంలో సాగిపోగలదనే ఆశాభావంతో సామాన్య పౌరుడు ఊపిరిపీల్చుకున్నట్లు విడిచాడు. వివిధ రాజకీయ పక్షనాయకులకు అంగీకారయోగ్యంగా ఉండే పథకాన్ని తయారుచేయడంలో మౌంట్‌బాటెన్ రాజకీయ నేతృత్వాన్ని దురంధరత్వాన్ని యిక్కడి బాగా ప్రశంసిస్తున్నారు. దేశవిభజన జాతీయంగానే జరుగుతుంది. ముందు, ప్లెబిసైట్‌ద్వారా, సరిహద్దునిర్ణయసంఘంద్వారా జరుగనున్న రాష్ట్రాల విభజనకుయిది హానికరంగా ఉండదు. అంతేగాదు. దేశవిభజన యేపరిస్థితుల్లో కాంగ్రెస్ రాష్ట్రాలకు దెబ్బ తగులకుండా ఉండేలాగున ఈ పథకం నిర్మింపబడింది. ఇటీవల బీహారు, మద్రాస్ రాష్ట్రాలను విభజించడానికి చేసిన యత్నాలు యింతటితో నిలచిపోతాయి

పోతే బెంగాలు, పంజాబు రాష్ట్రాల విషయంలో యేయే జిల్లాలు పాకిస్థాన్ ప్రాంతంలో చేర్చబడాలోగూడా యీ పథకంలో స్పష్టంగాపేర్కొన బడ్డాయి. పాకిస్థాన్‌లోకలకత్తాచేరదు. పంజాబులో గురుగాన్‌పూర్ చేర్చబడింది.

ఇప్పటికి 100 వత్సరాలనుంచి సమైక్య భారతావనే భారతీయులకు దివ్యాదర్శగా ఉన్నది. కాని ఈ ఆదర్శాన్ని జూన్, 2 వ తేది పటాపంచలుచేసివేసింది. జిన్నా విజయాన్ని సాధించగలిగాడు.

విభక్తభారత దేశభవిష్యత్తు

1 వ పేజి తరువాయి

స: భవిష్యత్తు ప్రస్తుతము మేము చేయువానిపై ఆధారపడి యుండును.

ప్రశ్న: ప్రపంచము వివిధ దేశముల ప్రతినిధులతో కూడిన కేంద్ర పాలకవర్గము క్రింద ఏకముగానుండు అవకాశము కలదని మీరు భావించుచున్నారా?

స: ఇట్టి కేంద్రప్రభుత్వ మేర్పడినప్పుడే ప్రపంచము సజీవముగా నుండగలదు.

ప్రశ్న: రష్యాకును అమెరికా సం॥ రా॥ములకును మధ్య యుద్ధము పొసగు అవకాశముకలదని మీరుతలచుచున్నారా?

స: ఏదైనను సాధ్యముకావచ్చును. కాని యిట్టి యుద్ధము అత్యంతము అసంభావ్యము.

ప్రశ్న: పాలస్తీనా సమస్యకు అత్యంతాంగీకారమైన పరిష్కారమేదని మీరు భావించుచున్నారు?

స: యూదులు దౌర్జన్య పద్ధతులను సంపూర్ణముగా విడనాడుటయే.

ప్రశ్న: బ్రిటిషువారు వెడలిపోవునప్పుడు ఈజిప్టు సూడాను ఒక ప్రభుత్వముక్రింద ఏకము కావలెనని మీరు నమ్ముచున్నారా?

స: వారు ఏకము కావలెనని నేను నిస్సంశయముగా తలచుచున్నాను.

ప్రశ్న: గత 5 మాసములలో మీకు కలిగిన అనుభవములనుబట్టి ప్రపంచ సమస్యల పరిష్కారములో అహింసా సిద్ధాంతము యిప్పటికి విజయము గాంచునని మీరు భావించుచున్నారా?

స: నవకాళీలో ఐదుమాసములుండుటవల్ల అహింస మన కష్టముల నన్నిటిని తొలగింపగలదను నాపూర్వానుభవముస్ఫురపడినది.

పాలస్తీనా విచారణ సంఘాధ్యక్షుడు

న్యూయార్క్, జూన్ 2: స్వీడెను ప్రధాన న్యాయమూర్తి ఎమిలీ శాంక్, స్టోక్‌హోమ్‌ను ఐక్యరాజ్య సమితి యొక్క పాలస్తీనా విచారణ సంఘానికి అధ్యక్షుణ్ణిగా ఎన్నుకున్నారు.

అమ్మకము

పాపులర్ బ్రాండ్ జి. ఐ. బకెట్లు, పోతపోసిన యినప పెనములు, స్టవులు, టూనికరాళ్లు సరసమైన ధరలకు భారీగా దొరకును. కలకత్తా ధరలపై ఇంజెంటులు గూడా తీసికోబడును.

THE BENGAL TRADING Co,
4, Tholasingam Street,
Sowcarpet, Madras.

రూ. 5,000 బహుమతి

బలవర్ధకౌషధమైన "ఓటోజెన్" స్త్రీ పురుషులను, వారి అసలు వయస్సుకంటె 15,20 సంవత్సరములు పడుచుగా కనిపింపచేయును. మొదటి 24గ

పది నిమిషములు మాత్రం

సారిడాన్

విఖ్యాతమైన బాధ నివారకం

ఉచితము ఉచితము

ఆటోమటిక్ అరుగుల్ల పిస్తోలు

లైసెన్సు అవసరం లేదు.

నాటకాలు, సినిమాలకు, అపాయ సమయములలో దొంగలను భయపెట్టడానికి మంచి పుపయోగకరము. ప్రేక్షిణపుతు పొగ, మంటలు కక్కును. నిజమైన రివాల్వరు వలె వుంటుంది. సైజు 7½" × 6" కొలతలు 15 రూపాయలు ఖరీదు రు. 8/- ఒక డజన్ గుండ్లు (ఆలారం గుండ్లు) ఉచితము. అదనపు ఒక డజన్ గుండ్లు రు 2/- స్పెషల్ కాపర్ అక్సిడైజ్డ్ రు 6రూ. రు 10/- ఆదనము రు 1/2/-లు. ప్రతి ఆర్డరుతో రివాల్వరు నూనె బుడ్డి ఉచితము. నమ్మకమైన ఖరీదు వాదము. కాబట్టి ఇంగ్లీషులోనే వ్రాయాలి. 2 (2-46)

IMPERIAL CHAMBER OF SCIENCE,
(A. P. M.) P. B. 61, (LAHORE)

IODISAL అయోడిసాల్
(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విరేచన సాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది. గవేరియా, కీళ్లవాతం, గుండెనొప్పి, తామర, కురుపులు, చిడుము మున్నగునాటినూలుగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది.

వెల సీసా ఒకటికి రు. 2/-

ఎల్లచోట్ల అమ్మబడును

THE SOUTH INDIAN MFG. CO., MADURA

కొల్హాపూర్‌లో రాజ్యాంగ సంస్కరణలు

పట్టాభిషేక సమయమున - మహారాజు ప్రకటన

కొల్హాపూరు, జూన్ 1: కొల్హాపూరు మహారాజు నేడు, తన పట్టాభిషేక మహోత్సవ సందర్భమున సంస్థానములో రాజ్యాంగ సంస్కరణలు ప్రకటించెను. ఈ ప్రకటన ననుసరించి 5 గురితో కూడిన ఒక కార్యనిర్వాహక సభ యుండును. దీనిలో ప్రధానితో సహా యిద్దరు అధికారసభ్యులు, మున్గగు అనధికారసభ్యులు వుందురు. అనధికారులలో యిద్దరు శాసనసభల ప్రతినిధులు, ఒకడు నిమ్నజాతి ప్రతినిధి.

ప్రతినిధిసభ, రాజమండలి అను రెండు శాసనసభలు, వుండును. ప్రతినిధిసభలో 44 ప్రజానియోజితసభ్యులు. 7 ప్రభుత్వ నియోజితసభ్యులు వుందురు. రాజమండలలో జాగీర్దారులు, వివిధవృత్తుల, వ్యాపారసంస్థుల ప్రతినిధులు 9 మంది, మైనారిటీల, కార్మికుల, స్త్రీలమున్నగు వారి ప్రతినిధులు 5 గురు, నియోజితసభ్యులు వుందురు.

దక్కన్ సంస్థానముల హైకోర్టు అధికారము రద్దుగావింపబడినది. కొల్హాపూరుకు స్వతంత్రహైకోర్టు స్థాపింపబడినది.

పట్టాభిషేకమహోత్సవ సమయమున, 15 లక్షల రూపాయలగ్రామాభివృద్ధినిధి నొకదానిని ఏర్పరచుచున్నట్లు గూడమహారాజు ప్రకటించెను. నేడు అతివైభవముగా జరిగిన ఈ ఉత్సవ సందర్భమున 101 మంది ఖైదీలను విడుదలచేసిరి. అ. ప్రె.

తిరువాన్కూర్

గాంధీజీకి సర్. సి. పి. విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 1: గాంధీమహాత్ముడు ఇటీవల కావించిన ఉపన్యాసాలను పురస్కరించుకొని సర్ సి. పి. రామస్వామి అయ్యర్ గారు నేడీ ప్రకటన చేశారు:—

హిందూ మహమ్మదీయ సంస్థానాధిపతులు ప్రత్యేకంగా ఏ ఒక పార్టీ పక్షమూ పట్టకూడదనీ, బ్రిటిషువారు సంస్థానాధిపతులవల్ల దేశానికి ప్రమాదం కలగకుండా చెయ్యాలనీ, గాంధిజీ కావించిన విజ్ఞప్తిని చదివాను. కాని ప్రస్తుత పరిస్థితులలో ఈ సలహావల్ల ఎక్కువ ఉపయోగం ఉంటుందనుకోను. ఎందుచేతనగా దేశవిభజన తప్పనిసరిఅయ్యే ట్లున్నదనీ అనతికాలంలోనే హైన్యంకూడా విభజింపబడుతుందని కాంగ్రెసుకు చెందిన ప్రముఖనాయకులే చెబుతున్నారు. కాని గాంధీజీ ఒక్కరు మాత్రం దేశవిభజనకు తన అభిప్రాయాత్మకమైన ప్రాతికూల్యాన్ని ఇటీవల పదేపదే పునరుద్ఘాటిస్తున్నారు. కాబట్టి ఈ విభజన సమస్య తేలేవరకూ సంస్థానాధిపతులు ఆత్మశ్రేయస్సుకోసమైనా నిష్పక్షపాతమైన తిటస్థవైఖరిని అవలంబించక తప్పదు. యీ ఉద్దేశ్యంతోనే తిరువాన్కూర్ సంస్థానాధిపతి బ్రిటిషు ఇండియాకు సంబంధించిన వ్యవహారాలలో ఇంతవరకూ ఎవరిపక్షానా చేరలేదనీ, ఇకముందు చేరగోరడంలేదనీ నేను గాంధీజీకి విస్పష్టం చేయగోరుతున్నాను. తన సంస్థానమునొక్క బ్యతకను విద్యా, ఆర్థిక, సాంఘికరంగాలలో తాము సాధించిన పురోగమనాన్ని నిరాపదంగా కాపాడుకోడమే సంస్థానాధిపతియొక్క వాంఛిత మనుకూడా గాంధీజీకి ఈ సందర్భంలో స్పష్టపరచగోరుతున్నాను."

తిరువాన్‌కూరు సంస్థానము వారి విధానము

సంస్థాన కాంగ్రెసువారి అందోళన

త్రివాండ్రమ్, జూన్ 1:

తక్కిన భారతదేశముతోను, విశేషముతోను తిరువాన్‌కూరు భవిష్యత్ సంబంధములకు సంబంధించిన అత్యంత ప్రధాన రాజకీయ సమస్యలను ప్రస్తుత ప్రభుత్వము పరిష్కరించుచున్నందుకును, ఇకప్రభుత్వముతో తిరువాంకూరు రాజకీయ సంబంధములను యేర్పాట్లు చేసికొనుచున్నందుకును, లేదా చేసికొనబోవుచున్నందుకును తిరువాన్‌కూరు సంస్థానకాంగ్రెస్ కార్యవర్గమువారు నిన్న తీర్మానములో అత్యధికమైన ఆందోళన వెల్లడించిరి. సభవారు తమ తీర్మానములో, తిరువాన్‌కూరు ప్రభుత్వమువారు బ్రిటిష్‌ప్రభుత్వములతోను, విదేశీయ వాణిజ్యపారిశ్రామిక సంస్థలతోను ఒడంబడికలు చేసికొనుచున్నారని, ఇంగుకు విశేషధనము కావలసివచ్చునని పెట్టుచు త్వరలో తిరువాన్‌కూరులో కేర్పడనున్న ప్రజాప్రభుత్వము వీనిన్నిటిని పరిశీలించునని, వానిని తిరస్కరించు అవకాశము గూడ కలదని చెప్పుచున్నారు. అ. ప్రె.



భారతస్వాతంత్ర్యము

సంస్థాన ప్రజలకు స్వాతంత్ర్యముచేకూర్చును

శ్రీ శంకరరావ్ దేవ్ సందేశము

ఇందూర్, జూన్ 1: భారతదేశము నకు స్వాతంత్ర్యము చేకూరినయెడల 9 కోట్ల సంస్థానప్రజలకు స్వాతంత్ర్యము చేకూరును ప్రజాసంకల్పమును గంగా ప్రవాహము నిరంకుశత్వమును ముంచివేయుట కేదియు అడ్డుపడజాలదు. కాలమహాత్మ్యమును మీ సంస్థానాధీశుడు తెలిసికొని తప్పనిసరియైన వానికితలయొగ్గుట గాక! సార్వభౌమాధికారము నేడు ప్రజలయందు మూర్తీభవించియున్నది. ప్రజలు శాంతియుత మగు పద్ధతులపై పోరాటము సాగించిన యెడల విజయముగ్రక్షయము. స్వాతంత్ర్య పోరాటములో కాంగ్రెస్ మీయండ నున్నది.' అని ఇందూరు ప్రజల ఆందోళనను పురస్కరించుకొని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావు దేవుగారు ఇందూరు ప్రజాఖండలి నాయకుడగు బైజ్‌నాథ్ మహాదేవ్‌గారికి సందేశ మంపియున్నారు. ఇందూరు రాజ్యాంగ పరిషత్తులో చేరవలెనని సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వము నెలకొల్పవలెనని ప్రజలు ఆందోళన చేయుచున్నారు. (యు. ప్రె.)

'పాకిస్థాన్ ఆమోదం ప్రజలకు ద్రోహమే

సైనిటాల్, మే 30: ఈ కాలము నాటి స్వతంత్ర్యరాజ్యము విషయమై ప్రజలకు గలభావములకు పాకిస్థాను విరుద్ధము. ఇట్టియెడ దేశములో అల్లరులుజరుగుచున్నవను కారణమునను, జిన్నాగారు దానిని కోరుచున్నారను కారణమునను అస్పష్టముగానున్న పాకిస్థానును అంగీకరించుట దేశప్రజలకు ద్రోహముచేయుటకుగును అని తాత్కాలిక ప్రభుత్వ మాజీ సభ్యుడు సయ్యదాలీ జహీర్ గారు ప్రకటించుచున్నారు.

'భారతమహమ్మదీయులకు మతముపై ఆధారపడు రాజ్యమేర్పరచుట అసాధ్యమని విచారణవల్ల తెలిసినది. అమాత్య త్రయమువారు తమ నిర్ణయములో పాకిస్థాను నిరాకరించిరి. ఐనప్పటికి జిన్నాకు విజయపరంపరలు కలిగినవి. ఏదో రూపమున పాకిస్థాను స్థాపన తప్పనట్లు కనిపించుచున్నది. ఇంకనుకు జిన్నాగారు పాకిస్థానును నిర్వచించియుండలేదు. ప్రపంచము నందలి యితర మహమ్మదీయ రాజ్యములకంటె పాకిస్థాను విలక్షణముగా నుండునని సాధారణ మహమ్మదీయులు తలచుచున్నారనుట స్పష్టము. ఈరాజ్యం ఇస్లాం 'థియోక్రసీ' పరిపాలనక్రింద నుండును. కనుబాటి సంఘమునకు యిట్టి పరిపాలన తప్పనాయను విషయము పరిశీలింపబడలేదు. ఐనప్పటికి దానిని అధికసంఖ్యాకులగు భారత మహమ్మదీయుల కోర్కెగా బ్రిటిషు ప్రభుత్వము వారు అంగీకరించిరి. మస్లిమ్‌లీగు ఎన్నికలలో జయించెను కనుకను, దేశమంతట అల్లరులు ప్రారంభించెను. గనుకను జిన్నాగారి కోర్కె అంగీకరింపబడినది. పాకిస్థాను అంతిమస్వరూపమును ఊహించుకొనియుండినచో మహమ్మదీయులు దీనికు నోట్లిచ్చియుండెడివారు కారు. కాంగ్రెసును ప్రతిఘటించుటకై బ్రిటిషువారు జిన్నాకు ప్రోత్సాహమొసంగిరి. మహమ్మదీయులు అధికసంఖ్యాకులుగా నున్న ప్రాంతములలో వారికి స్వయంనిర్ణయాధికారమిచ్చవచ్చును. అంతకు మినహా ఏమియు నిచ్చరాదు. ఈ స్వయంనిర్ణయాధికారమును గుండ యూనియను రాజ్యాంగము నిర్ణయమైన తర్వాతనే యివ్వదగును. ఈ ప్రభుత్వము క్రిందనుండవలెనా, ఆ ప్రభుత్వము క్రింద నుండవలెనా అను విషయమును అప్పుడే ప్రజలు నిర్ణయించుకొన వీలగును. తాను కోరు దానివిషయమై జిన్నాగారికి ఇప్పటికి నిశ్చితమైన భావములు లేవు. జూన్ 2 తే ప్రకటన యెట్టిదిగా నుండునో తెలియదు. కాని ఒకటి మాత్రము నిశ్చయము. జిన్నాకోరుచున్నాడని, దేశమందంతట అల్లరులు జరుగుచున్నవని బ్రిటిషు ప్రభుత్వమువారు జిన్నాగారి అస్పష్టమైన పాకిస్థాన్‌ను అంగీకరించిన యెడల అది దేశమునందలి అధికసంఖ్యాకులకు అంగీకారము కాదు. పొందుబద్ధమైన ట్టియు, ఉక్తము రాజనీతిని ప్రదర్శించునట్టిదియునగు సభకమధ్యమార్గమే రాజకీయములో అధినివేశకులు భారతీయులకు అంగీకారముగా నుండును, అని సయ్యద్ ఆబీజహీర్ గారు చెప్పుచున్నారు.

నేపాలు రాజ్యాంగ సంస్కరణలు

ప్రొ॥ రెడ్డిగారి విమర్శ

కాశీ, మే 31: సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వమునకు యేమాత్రము కొరపడినను నేపాలు ప్రజలు సంతృప్తిపొందరు అని ఇటీవల నేపాళ ప్రధాని రాజ్యాంగ సంస్కరణల విషయమై గావించిన ప్రకటనను పురస్కరించుకొని ప్రొ॥ డి. ఆర్. రెడ్డిగారు (నేపాలు) ఒక ప్రకటనలో చెప్పుచున్నారు. ప్రజాప్రతిపత్తికాశయములు ఫలభూయిష్ఠము కొంతవరకు ఆ ప్రకటనలో నున్నప్పటికి అది చాలా అస్పష్టముగా నున్నదని, కేవలము కళ్లనీళ్లు తుడుచునదిగా కనబడుచున్నదని, ప్రధాన సమస్యయగు బాధ్యతాయుతప్రభుత్వమును త్రోసివేయునదిగా నున్నదని ఆయన చెప్పెను. నేపాలురాజు ఆర్థిక, విద్యాభివృద్ధికి అల్పముగను 30 లక్షల రూపాయలు ఖర్చుచేసెదనని చెప్పుచు ఈ సంస్కరణలతో నేపాళప్రజలు ప్రమేయమేమియు పెట్టుకొనవలసనని కోరుచున్నారు. అ. ప్రె.

బరోడా హిందూస్థాన్ లోనే చేరుతుంది

బ్రజేంద్రలాల్ మిత్తర్‌గారి ప్రకటన

అహమ్మదాబాద్, మే 31: "బరోడా సంస్థానం ఐక్య భారతదేశాన్నే వాంఛిస్తోంది. కాని చివరకు భారతదేశ విభజన తప్పనిసరి అయేపక్షంలో మేము హిందూస్థాన్‌లోనే ఉంటాము." అని బరోడా సంస్థాన ప్రధానమంత్రి అయిన సర్ బ్రజేంద్రలాల్ గారు చేసిన ఇంటర్వ్యూలో చెప్పారు. సర్ బ్రజేంద్రలాల్ మిత్తర్ గారు ఢిల్లీలో జరుగనున్న భారతీయ నాయకుల సమావేశానికి హాజరవడం కోసం అజూనుంచి ప్రయాణమై వెళ్తూ ఇక్కడ దిగారు.

బరోడా దివాన్ గారు ఇంకా ఇలా అన్నారు:—"భారతదేశం స్వతంత్రంకాబోతున్న ఈ చరిత్రాత్మకమైన తిగుణంలో, ఏ నాయకుడైనప్పటికీ క్షితిగతులను యావద్భారతదేశ దృష్ట్యా పరిశీలించకుండా సంకుచితమైన దృక్పథం అవలంబించి ఏదో ఒకానొక మతవర్గంలేక సంస్థానంయొక్క శ్రేయస్సు కోసం తాపత్రయ పడడం నీజంగా శోచనీయం."

భారతదేశం విభాగం అయేపక్షంలో పంజాబు బెంగాలు రాష్ట్రాలను కూడా విభజించడమే తనకు అభిమతమనీ హిందూస్థాన్‌గుండా నడవ కావాలని జిన్నాగారు కోరిన కోరిక చూడగా తనకు పోలెండు నడవ సంగతి స్ఫురణకు వచ్చిందనీ మిత్తర్ గారు అన్నారు.

సంస్థానంలో ప్రవేశ పెట్టదలచిన రాజ్యాంగ సంస్కరణల గురించి ప్రస్తావిస్తూ దివాన్ గారు ఇలా అన్నారు:—"మేము బరోడా రాజ్యాంగాన్ని సవరించగోరుతున్నాము. అయితే పరిస్థితులు ఏ ఆకారం తాల్చనున్నవో చూడడానికి ఇంకా కొంతకాలంపాటు వేచిఉండడం మంచిదనుకున్నాము. రాజ్యాంగ సంస్కరణ ప్రతిపాదనలన్నీ తయారుగానేఉన్నవి. కాని ఇటీవల జరిగిన సంఘటనలను బట్టి, వాటిని ఇంకా కొన్నిరోజులవరకు బైట పెట్ట దలచుకోలేదు."

రాష్ట్రవిభజన జరగాలి

డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ గారి ఉపన్యాసం

న్యూఢిల్లీ, జూన్ 1: ఇవాళ మధ్యాహ్నం ఢిల్లీ నివాసులైన బెంగాలీలు బెంగాలువిభజనదినోత్సవ"సందర్భాన ఇక్కడ ఒక బహిరంగ సమావేశం ఏర్పాటు చేశారు. డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీగారు ఈ సభలో ఉపన్యసిస్తూ దేశాన్ని రెండుగా గాని బహుళంగా గాని విభాగం చెయ్యడం తమకు ఎట్టి పరిస్థితులలోనైనప్పటికీ అసమ్మతమనీ, బెంగాలు రాష్ట్రాన్ని రెండు భాగాలుగా విభజించడాన్ని కోరిక దేశాన్ని విభాగం చెయ్యకపోయినా నెరవేర్చవలసి ఉంటుందనీ అన్నాడు.

దేశ విభజనవల్ల అంతర్జాతీయంగా మన ప్రాబల్యము తరిగి పోవడమే కాకుండా, ప్రపంచ పటంలోంచి భారతదేశమే అంతర్ధానమై పోయే ప్రమాదం ఏర్పడవచ్చునని అన్నాడు.

"భాషా, సాంస్కృతిక, ఆర్థిక విషయాలను పురస్కరించుకొని రాష్ట్రాలను పునర్విభజించాలి. ఇది జరూరుగా నిర్వహించవలసిన వ్యవహారం. బ్రిటిషువారు ఏ విధానం అనుసరించ గోరుతున్నప్పటికీ మనకు అవిషయంతో నిమిత్తంలేదు. పాకిస్తాన్ ప్రాతిపదికమీద రాజీ చేసుకోడానికి మనం ఎన్నడూ సమ్మతించరాదు. బ్రిటిషువారు దేశవిభజన పాకుచెప్పకొని భారతదేశంలో పాతుకొనిపోదామంటే కుదరదు. సాధ్యమైనంత త్వరలో బ్రిటిషు పరిపాలన అంతమొందాలి; సాధ్యమైనంత శాంతియుతంగా అధికారదత్తత సాగిపోవాలి." అని శ్యామప్రసాద్ ముఖర్జీగారు అన్నారు.

లక్ష్మీకాంత మైత్ర, (ఎమ్.ఎల్.ఏ.) డా॥ పి. ఎన్. బెనర్జీ, సురేశ చంద్ర ముజుమ్‌దార్ ప్రభృతులు గూడా సమావేశంలో ఉపన్యసించారు.

సంస్కరణల విషయమై గావించిన ప్రకటనను పురస్కరించుకొని ప్రొ॥ డి. ఆర్. రెడ్డిగారు (నేపాలు) ఒక ప్రకటనలో చెప్పుచున్నారు. ప్రజాప్రతిపత్తికాశయములు ఫలభూయిష్ఠము కొంతవరకు ఆ ప్రకటనలో నున్నప్పటికి అది చాలా అస్పష్టముగా నున్నదని, కేవలము కళ్లనీళ్లు తుడుచునదిగా కనబడుచున్నదని, ప్రధాన సమస్యయగు బాధ్యతాయుతప్రభుత్వమును త్రోసివేయునదిగా నున్నదని ఆయన చెప్పెను. నేపాలురాజు ఆర్థిక, విద్యాభివృద్ధికి అల్పముగను 30 లక్షల రూపాయలు ఖర్చుచేసెదనని చెప్పుచు ఈ సంస్కరణలతో నేపాళప్రజలు ప్రమేయమేమియు పెట్టుకొనవలసనని కోరుచున్నారు. అ. ప్రె.



స్కైత్యంచేస్తే రొమ్ముపడిశం ఫ్లూరసీ, న్యుమోనియాలోకి దింపుతుంది. జాగ్రత్త! విషనివారక ఆఘ్రాణ గుళికలైన పెప్సును తీసుకోండి. పెప్సు సోటిలో కరిగి నప్పుడు, దానిలోని ఔషధసారం శ్వాసద్వారా ఊపిరితిత్తులలోనికి పోయి అనేక క్రిములను సంహరించును. దగ్గు, పడిశము, గొంతునొప్పి, యిన్‌ఫ్లూయంజా, రొమ్ముపడిశము తదితర సుండెవ్యాధులకు పెప్సు సిద్ధౌషధము.

పెప్సు తీసికొనుము.

PEPS

విషనివారకమగు ఆఘ్రాణ గుళికలు

ఎల్లప్పుడు దగ్గర నుంచుకొనుము

మందు వర్తకులందరివద్ద దొరకును.

ఏజెంట్లు: మెసర్సు దారా అండ్ కంపెనీ, పి. టి. మద్రాసు.

ప్రొవిటోన్



శరీర మాంద్యము, మానసిక పరిశ్రమ, ఆకలి లేకుండుట, పోషణ లోపించుట, నరముల దౌర్బల్యము, ఆహారము సరిగా జీవకణాలుగా మారకపోవుట, మొదలైన వాటిని జయించడానికి ప్రొవిటోన్ మంచిది.

ప్రసిద్ధిపొందిన ఔషధ విక్రేతలందరివద్దను దొరకును

మాన్యుఫాక్చరర్సు:

TRINITY PHARMACEUTICALS (INDIA) LTD., MADURA.



DEAFNESS

Partial or total-complicated with be noises and other troubles - how long a what causes-cured radically and perm nently in four weeks by our safe su world - wide reputed and tested Ho home-treatment. Guaranteed cent per c success. Particulars on request. Plea Correspond in English.

Kamala Works (A P) Panchpota, Benga

యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్.

2, రాయల్ ఎక్సుచేంజి ప్లేస్, కలకత్తా.

చెల్లించిన మూలధనము: రు. 2 కోట్లు

రిజర్వు ఫండు: రు. 30 లక్షలు.

జి. డి. బిర్లా
చేర్మన్

బి. టి. తాకూర్
జనరల్ మేనేజరు

బ్రాంచీలు: మద్రాసు (మెయిన్) పాలాక్పేట్, బెంగుళూరు, కోయంబతూరు, మధుర, కరైకుడి, పుదుక్కోట, మైసూరు, పీడియట్ మేనేజరు: శ్రీ కే. ఆర్. కే. అయ్యంగార్, 310-11, లింగిచెట్టివీధి, మద్రాసు.

అన్నిరకముల ఎక్స్‌ఛేంజి లావాదేవీలు, ట్రేడు డెంక్యుమెంటరీ బిల్లు నిర్వహించుటకు సమర్థమైన బ్యాంకు.

INVEST IN OUR 3 YEARS Cash Certificates

ASP

కుష్ఠు

దద్దుర్లు, సెగ, పవాయి. మొదలైన సరళ మేహములకు

గ్యారంటీ చికిత్స!

ప్రత్యేకగా అద్భుతమైనవిగా పేరెన్నికగల క్యాటలాగు 10 రాష్ట్రములో క్యాటలాగులు. యోగ్యతాపత్రములు ఉచితము.

రెడ్డి & కో., (రిజిస్టర్డ్)

గోపాలపురం, - రమణ
తూ. గోదావరి

మద్రాసు గవర్నమెంటు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు

మాచ్‌ఖండ్ హైడ్రో - ఎలక్ట్రిక్ స్కీమ్

(స్పెసిఫికేషను నెంబర్లు. C. 353, 355, 356)

కోరాపుట్ జిల్లాలోని చిక్కంపుట్ క్యాంప్‌వద్ద (డుడుమా జలపాతానికి 2½ మైళ్లదూరంలో) ఈ దిగువ బిల్డింగులు కట్టుటకు 1947 సం॥రం జూన్ 30-వ తేది సాయంత్రం 3 గంటలలోగా అందులోనున దిగువ సంతకముదారుచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

(1) ఎక్జిక్యూటివు ఇంజనీరుగారికి క్వార్టర్లు (టెంపొరరీ)	...	2
(2) పోలీస్ ఔట్ పోస్టు (టెంపొరరీ)	... ...	1
(3) సిమెంటు షెడ్ (పర్మనెంటు)	... ...	1

2. టెండరు సెట్టు, మొత్తముల షెడ్యూలు వరసగా సెట్టు 1-కి రు. 10/-లు, రు. 5/-లు చొ॥న (పై అన్ని బిల్డింగులకు) దిగువ ఆఫీసులలో బదయవచ్చును. (1) దిగువ సంతకముదారు, (2) ఎక్జిక్యూటివు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., కోరాపుట్ డివిజన్, కోరాపుట్ (ఒరిస్సా), (3) ఎక్జిక్యూటివు ఇంజనీరు, మాచ్‌ఖండ్ డివిజను, మాచ్‌ఖండ్, జయపూర్ (ఒరిస్సా).

3. డిపార్టుమెంటల్ ఫారంలో, నిర్ణీత కాలంలోగా పంపని టెండర్లు అంగీకరించబడవు. టెండరు సెట్లు మొదలగువాటికి ది 28-6-47 తేదీలోగా దరఖాస్తులు చేయాలి.

సూపరింటెండింగు ఇంజనీరు,
మాచ్‌ఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీం,
వాల్తేరు అప్‌లాండ్సు P. O.

వాల్తేరు, 25-5-47.

వాగార్డు ఫైర్ & జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు : 308-9, లింగిచెట్టివీధి, మద్రాసు 1.

చందావేసిన మూలధనము	...	రు. 25 లక్షలు
చెల్లించిన మూలధనము	...	రు. 15 లక్షలు

దక్షిణ భారతదేశములో ప్రముఖమైన యీ జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీకి,

మోటార్ ఇన్సూరెన్సు వ్యాపారమును,

సంపాదించుటకు భారతదేశమంతటను ఏజెంట్లు కావలెను.

మంచి వ్యాపారమునకు గ్యారంటీ యివ్వగలవారికి ఆకర్షకములైన షరతులు.

అనుకూలమైన ప్రీమియం రేట్లు.

మిగతా వివరములకు:—

హెచ్. డి. రాజా,
జనరల్ మేనేజరు.

మలేరియా, ఇన్ఫ్లూయంజా, తదితర జ్వరము లన్నిటికిని

బాట్లివాలా ఏగ్‌మికిశ్చర్ మరియు మాత్రలు

వాడుడు. ఐ. ఎం. ఎస్. లాక్షణికే శిపార్సుచేయబడినది. శిమిస్తుంవద్దను. పరుపుండుకాలములోను దొరకును. పోస్ట్ పెట్టింగ్ ఏజంట్లు:—

P. M. PATNI & Co, PRINCESS STREET, BOMBAY. 2. TEL. ADD. LIGATURE

గారడి అద్దము

మీ వాంఛలనుకూర్చి యీ అద్దమును ప్రశ్నింపవచ్చును. పోయినసొత్తు, దాగిన నిక్షేపము, జబ్బు నయమయ్యేదీకానిదీ, మీ భవిష్యత్తు, దుష్టగ్రహబాధలు తప్పే విధము, మీ ప్రయత్న సాఫల్య వైఫల్యములూ, నౌకరీ, పరీక్షలలో ఉత్తీర్ణత, వ్యవహారపు చిక్కులు, సమస్తము ఈ అద్దమువల్ల తెలుసుకొనవచ్చును. ఈ అద్దము శాస్త్రానుగుణముగ జేయబడినది. ఇది తప్పినచో మీ సొమ్ము మీకు వాపసుచేయబడును.

వెల	రూ. 2-8-0
ప్రత్యేకము	రూ. 4-8-0
ఎక్స్ట్రా స్పెషల్, తపాలాఖర్చులతో సహా	రూ. 10-0-0 6 b (2-72)

విదేశములనుండి తపాలాఖర్చులతో గూడ వైకము ముందుగా పంపవలెను.

Prof. BENGAL MESMERISM HOUSE (A.P.M.) HOSHIARPUR.

Gevaert FILMS

ఇపుడు దొరుకుచున్నవి.

- ఎక్సుప్రెస్ సూపర్ క్రోమ్ (30°) పగటి వాడుకకు తగిన రోల్ ఫిలిం. హైస్పీడ్. ఎక్సుపోజర్ లాటిట్యూడ్.
- పాన్‌క్రోమోసా మైక్రోగ్రాన్ (27°) అన్నిరకాల ఎక్స్‌రా మెంబ్రులకు. పనికి వచ్చును.
- పాన్‌క్రోమోసా (32°) లోపల ఫోటోగ్రాఫింగుకు తగినది.

Gevaert EXPRESS SUPERCHROM

అలయిడ్ ఫోటోగ్రాఫిక్సు లిమిటెడ్.. 193, పరేల్ వీరోడ్, బొంబాయి.

ఈ రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే నూలురాష్ట్రంలో వడ్డాలకుండాలి

దొంగమగ్గాల నివారణ మార్గాన్ని గూర్చి డాక్టరు పట్టాభిగారి సూచన

సహకారసంఘాలద్వారానే నూలు అందచెయ్యాలి

చెన్నపురి, మే 30: చెన్నరాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే నూలును ముందు రాష్ట్రి మగ్గాల అవసరాల తీర్చాకనే ఇతరరాష్ట్రాల అవసరాలు చూడాలనీ, రాష్ట్రాలలో ఉత్పత్తి అయ్యే నూలును ఇతర చోట్లకు ఎగుమతి చేసి బట్టలు దిగుమతి చేసుకోవడం, రాష్ట్రంలోని మగ్గాలను పనిలేకుండ చేయడం ఆవివేకమనీ, సహకార సంఘాల ద్వారా నూలు సాలెవాండ్లకు అందచెయ్యాలని డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు ఆంధ్రపత్రిక ప్రతినిధి శ్రీబాగ్‌లో సందర్శించగా చెప్పిరి.

ప్ర: ఖద్దరు అభివృద్ధి తృప్తికరంగా లేనందున ఖద్దరు ఉద్యమాన్ని తీవ్రతరం చెయ్యటానికి తక్షణచరణ సాధనాలు ఏమైనా సూచిస్తారా?

స: ఖద్దరు ఉద్యమం తృప్తికరంగా లేదంటే అది బాహుళ్యమైన కార్యక్రమం నిర్ధారింపబడిన ఫిర్కాలలో అవాలిగాని, తీవ్రతరోద్యమం అమలు చెయ్యడానికి ఎన్నుకొన్న ఫిర్కాలలో కాదు. తీవ్రోద్యమ కేంద్రాలు మంచి ఫలితాలను కనుపరచినవి. ప్రభుత్వం వారు చేపట్టక పూర్వంగూడా వాటి అభివృద్ధి బాగానే ఉంది. అందువల్ల వాటిని ప్రత్యేకంగా ప్రశంసించవలసిన అవసరంలేదు. వాటిని అదివరకు చర్ఖా సంఘంవారు నడుపుతున్నారు. వారివద్దనుంచి ఈ కేంద్రాలను ప్రభుత్వంవారు తీసుకున్నారు. ఫలితాలేమీ కనిపించలేదని బాహుళ్యమైన ఫిర్కాలనుంచి కంప్లెయింటువస్తేరావాలి. బాహుళ్యంగా, ఖద్దరును ఉత్పత్తి చెయ్యడంఎల్లాగ? తీవ్రతరం చెయ్యడం ఎల్లాగ అని మీరు అడుగుకున్నారు.

ఖద్దరుఅంటే ఆకాశంనుంచి ఊడిపడేదికాదు. నూలునుంచి వస్తుంది. నూలు ఏకులనుంచివస్తుంది. ఏకులు ప్రత్తినుంచి వస్తాయి. గింజలు విడదీసి దూదిఫింజలు చేసే ప్రత్తివస్తుంది. గింజలులో ఉన్న ప్రత్తిపోలాల్లో అమ్ముతారు. దూదిపీకి, గింజలు తీసేస్తే ఏకుల ప్రత్తివస్తుంది. మీ ఇంటినిండా ప్రత్తిఉన్నా మీకు ఒక్క బట్టకూడా రాకపోవచ్చు ఏకులుచేసి, నూలుతీసి, బట్టగా నేస్తేనేగాని ఒక్క ప్రత్తిఇంట్లో పెట్టుకుంటే లాభంలేదు. బజార్లోమీద ఎక్కడకు వెళ్లినా, అమెరికన్ ప్రత్తివ్యాపారవత్తిడి కిరణట్లుగా ను, ఇంగ్లీషుటార్పికి బాటరీ దొరికినట్లుగానూ ఏకుటకు ప్రత్తిదొరకాలి. ప్రతిచోట ప్రత్తిరుకాణాలు, ప్రత్తిని గింజలు తీసేసి దూది ఫింజలుగా చేసే పరికరాలు దొరకాలి. కొన్ని రాట్నాలు ఉండాలి. నేర్చుకొనేవాడికి రాట్నంమీద నూలుతీసే విధానం నేర్పేమనుష్యులు ఉండాలి. సప్లయివచ్చినకొద్దీ గిరాకీ పెరుగుతుంది.

45 ఏళ్లక్రితం సోడాపాపులు తెనుగు దేశంలో వెలసినప్పుడు అంతా నవ్వారు. ఇప్పుడో వందలకొద్దీ సోడాకొట్లు ఎక్కడికివెళ్లినా ప్రత్యక్షమే. బ్రాహ్మణ సోడా (అంటే కొంచెం "శుద్ధం" కలసింది) అమ్మేదుకాణాలు గూడా బయలుదేరినయి. అదేవిధంగా దుకాణం అంటూ పెడితే ప్రజలు రావడం ఆలవాటు పడతారు. చాలా మంది ఆడవాళ్లు ప్రత్తితినుంచి ఏకులు చెయ్యడం నేనెరుగనుదును. మార్కెట్లో ఏకులు కొనుక్కోవడంకంటె ఇంట్లో తయారు చేసుకోవడం కులభం. సైకిల్ పాపు పెట్టినవాడు నేర్చేవాణ్ణిగూడా అక్కడ అట్టే ఉంచుతాడు. ప్రత్తిదుకాణంలోగూడా అల్లాగే దూది ఏకడం ఏకులు చెయ్యడం, నూలు తియ్యడంగూడ నేర్చే అనుభవజ్ఞులను అట్టే ఉండాలి. ఆవిధంగా సరంజామా యేర్పాటు అ సరంజామాను వినియోగించనేర్చే హంగు గూడా ఉండాలి. దానివల్ల నేర్చుకోవాలనే ఆసక్తి కలుగుతుంది. కొన్నాళ్లు అయ్యాక ఆ పాపే సాయంత్రం వేళ ఒక క్లబ్బుక్రింద మారుతుంది. డాక్టరు ఉండేచోటు ఆసుపత్రిగా మారినవిధంగా ఇదీ మారుతుంది. ఈ పాపే ఒకనూలువడుకు కేంద్రం అవుతుంది. ఈ విధంగా వారినుంచి వారికి అల్లా అల్లా వ్యాపిస్తుంది. ఖద్దరుఉద్యమం అందుకుంటుంది. ఈ పాపుల్లో ఖద్దరు పుట్టు పూర్వోత్తరాలు తెలిసినవారినే ఉంచాలి. ఇప్పుడు మద్రాసు ప్రభుత్వంవారు ఇందు నిమిత్తం నడుపుతూన్న బళ్లలో తయారైన వారికి పప్పజెప్పాలి.

ఈ పాఠశాలలను చాలా జయప్రదంగా నడుపుతున్నారు. ఈ నూతన సంస్కృతిని, ఈ పాఠశాలలనుంచి బయలుదేరిన వారు గ్రామగ్రామాలకు వ్యాపింపచెయ్యాలి. నేడు వందలుగా ఉన్నవారు గందు మూడేళ్లలో వేనకు వేలు శిష్యులను తయారుచెయ్యవచ్చు. ప్రతివారు ఒక ప్రత్తిదుకాణం నడపాలి. ఒక పాఠశాలను గూడా నడపాలి. ఈవిధంగా ఈ విద్యను ప్రజానురంజకంగా నిర్వహించాలి. ప్రతి కుటుంబంనుంచి ఒక ఆస్థపరుడు గాని, ఒక జిజ్ఞాసువుగాని బయలుదేరితే ఈ ఉద్యమం బాగా అందుకుంటుంది. ఈ రీతిగా విత్తును ఇక్కడనుంచి అక్కడ నాటి సంటను పండించాలి. ఆ విత్తును మొలిపించి, పెంచి, ఫలాన్నుభవించేసి, ఆ ఫలాన్ని అనుభవించేయోగ్యత అందరికీ కలిగించాలి.

ఉపాధ్యాయులకు ఈ విషయమందే వాస్తవమైన ఆసక్తిని పుట్టించాలి. చర్ఖా సంఘంవారి నాకరీలో ఉండి ప్రభుత్వానికి బదలాయింపబడిన ఉద్యోగులకు కాలానికి అనుకూల్యంగా, తృప్తికరంగా జీతాలు ముట్టేట్టు చూడాలి. ఉపాధ్యాయునికి తృప్తి, సంతోషమూ కలిగించాలి. చర్ఖా సంఘంలో ఉన్నవారు ప్రభుత్వోద్యోగంలోకి వచ్చినా అంతే పుచ్చుకోవాలనే నిబంధన పెట్టడం విచిత్రంగా కనిపించకమానదు. ఇట్టినిబంధనలే వర్కర్లని ఉత్సాహాన్ని చంపుతాయి. అసంతృప్తిని కలిగిస్తాయి. ఆ నిబంధనలు మార్చితీరాలి. ఈ విషయంలో ప్రభుత్వాన్ని నిందించి ప్రయోజనంలేదు. నర్ఖాసంఘంవారే తమ ఉద్యోగులు హెచ్చుజీతాలు ప్రభుత్వోద్యోగంలో ఉన్నపుడు తీసుకోవడానికి అనుమతి నివ్వాలి. అప్పుడే వారికి తృప్తి కలిగి సంతోషంగా పనిచెయ్యగలరు.

ప్ర:- దొంగమగ్గాలు నివారించాలని పరిశ్రమల మంత్రి గౌ॥ హాలహర్వీ సీతారామరెడ్డిగారు చెప్పినదానికి తాము మేమైన సూచనలేసెదరా?

స:- ఓ, దొంగమగ్గాలను నివారణ చెయ్యవచ్చు, త్వరితంగాగూడా చికిత్స. చాలా సులభమే. ప్రతి చేనేత పారిశ్రామికుడు సహకార సంఘంలో సభ్యుడుగా చేరితీరాలనే నిబంధనపెట్టాలి. సహకార సంఘంలో సభ్యుడైనవాడికే నూలు ఇవ్వాలి. ఈవిధంగానేస్తే రెండు లాభాలు ఉన్నయి. మాయమనుష్యులు మాయమైపోతారు. వాళ్ల కపటనాటకం, దొంగ వ్యాపారం పోతుంది. మాస్టరు వీవర్లబాధ తొలగిపోతుంది. సహకారసంఘ బలిమి, అండా పారిశ్రామికునికి అండ అయి దళారుల హింస తగ్గుతుంది

ప్ర:- మరి చేనేత పారిశ్రామికులు పెట్టే మొరలమాట ఏమిటి?

స: చేనేత పారిశ్రామికుల బాధలు అళిక తరహాలో ఉంటవి. వాస్తవానికి వాళ్ళకు 21,8000 చేట్లు అందవలసి ఉండగా 15,000 చేట్లుమాత్రమే ఇస్తున్నారు. ఇది న్యాయంగాదు. 132 కోట్ల పౌన్ల కోటా సప్లయివాళ్లకు రావలసిఉండగా 41 కోట్లే ఇస్తున్నారు. యుద్ధకాలంలో 162 కోట్లకు సప్లయి పెరిగినా వాళ్ళ సప్లయి 36 కోట్ల పౌన్లకే తగ్గిపోయింది. మనరాష్ట్రంలో ఉన్న 4 కోట్ల 90 లక్షల మగ్గాలకు 160 లక్షల పౌనునూలు కావాలి. చేనేత పారిశ్రామికుల కోటా 21,300 చేళ్ళకు ఏ కారణం వల్లనైనా తగ్గినీ—అందుకు వారు కారణమేమీ కనిపించదు. ఆ 21,300 చేళ్ళను గూడా 15 వేల చేళ్ళకు తగ్గించడం గర్హ్యమే. ఏ కారణం వల్ల నైన కోటాలు తగ్గించవలసి వస్తే అది మిల్లులకు, చేనేతమగ్గాలకు గూడా తగ్గాలి.

ఈరాష్ట్రం మా మగ్గాలకు నూలులేదూ అని మనవాళ్లు గోలపెడుతూంటే ఈ రాష్ట్రంనుంచి ఇతరప్రాంతాలకు 68 లక్షల పౌన్లు నూలు ఎగుమతిచేస్తున్నారు. ఈ రాష్ట్రంలో మిల్లులకు, ఇతరకార్యాలకు 40 లక్షలపౌన్లు మాత్రమే అట్టే ఉంచారు. సమ్మెలవల్లగాని, విద్యుచ్ఛక్తి సరఫరాలేకగాని మరే కారణాల వల్లగాని మిల్లులలో నూలుఉత్పత్తి తగ్గినా అది వచ్చి చేనేతపారిశ్రామికుడికి చెత్తిన తెగులుతోంది. ఇది చాలా అన్యాయం.

ఒరిస్సారు నూలుఎగుమతి చేస్తున్నారు. ఉదాహరణకు చెబుతాను. ఈరాష్ట్రంలో మన మగ్గానికి ఇచ్చే నూలుకంటె మనదగ్గరనుంచి నూలును దిగుమతి చేసుకునే ఒరిస్సారాష్ట్రంలోని మగ్గానికి పగటున హెచ్చునూలు అందుతోంది. ఒరిస్సారాష్ట్రంలో ఈ రాష్ట్రంకన్న "ఫ్లైషటిల్స్" సంఖ్య తక్కువగా ఉన్నప్పుడు ఇది మరింతఘోరం. ఈ రోజుల్లో "ఫ్లోషటిల్" ఎక్కువవాడుకలోఉన్నది. షటిల్ నెమ్మదైంది అయిన కొద్దిమగ్గానికి ఎక్కువకోటా ఇస్తున్నారు.

ఎగుమతిచేసే రాష్ట్రాలలోనూ, దిగుమతిపొందే రాష్ట్రాలలోనూ న్యాయంగా నూలుపంపకం జరిగేట్టు చూడాలి. ఎగుమతిచేసే రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది. అందువల్ల ఎగుమతి అయ్యే రాష్ట్రంలోలాగే దిగుమతి అయ్యేరాష్ట్రంలోను కట్టుదిట్టంగా నిబంధనలు అమలు చెయ్యాలి.

గ్రహించవలసిన విషయం ఇంకొకటి ఉంది. మనరాష్ట్రంనుంచి 68 లక్షల పౌన్ల నూలు ఎగుమతి అవుతూంది. 20 లక్షల పౌన్లే బట్టక్రింద తిరిగి వస్తోంది. మిగతాదాంతో ఇతర రాష్ట్రమిల్లు ఓనర్లు భాగ్యవంతులై బాగుపడుచున్నారు. మనం ఇతర రాష్ట్రాలకు నూలు గాగా కుండా బట్టగా ఎగుమతిచెయ్యాలి. అల్లా చేస్తే ఇప్పుడు నిరుద్యోగులై పడుకుంటూన్న చేనేత పారిశ్రామికులకు చేతినిండా పని ఉంటుంది. కూలి గిట్టుంది. అల్లాగాకుండా నూలు ఎగుమతి చేసుకోవడం, ఆదీ పూర్తిగాగాకుండా ఇరవైలక్షల పౌన్లే దిగుమతి చేసుకోవడ ఇది దుర్గ్రాహ్యంగా ఉంది. ఈవిధమైన ఎగుమతులు దిగుమతులు నేటి ఏకప్రపంచ సిద్ధాంత దినములలోగూడా ఆగ్రహకారణము లే. నూలుగా ఎగుమతిచేసి బట్ట దిగుమతి చేసుకోవడం అర్థనా ఒప్పుకోదు. మనం కోరేది పీలైనంతవరకు మన మగ్గాలకు పరిపడ్డనూలు మనకు ఉంచమంటున్నాము. కనీసం మనకు దిగుమతిచేసే బట్టపేరకైనా నూలును మమ్మల్ని బట్టగా తీసుకోనివ్వండంటున్నాము. ఇందులో విపరీతమేమీలేదు సరిగదా ఇది చాలా న్యాయమూ, సబబూ.

రష్యాలో క్రొత్తరకం టెలిఫోన్

[ఇండియన్ యునైటెడ్ ప్రెస్]

మాస్కో, జూన్, 2: లెనిన్‌గ్రాడ్‌లో నివసిస్తున్న సోవియెట్ ఇంజనీరు ఐ. పి. జఖరోవ్ కొత్తరకం టెలిఫోను సృష్టించినట్లు మాస్కో రేడియో ప్రకటిస్తున్నది. ఈ టెలిఫోనును ఉపయోగించేవికి అవతలమాట్లాడుతున్న వ్యక్తిని ప్రత్యక్షంగా చూస్తూ మాట్లాడవచ్చు. దీనిలో ఒక 'స్క్రీన్.' ఏర్పాటైవుంటుంది. అవతలవైపు ఎవరు మాట్లాడుతున్నదీ చూడడానికి ఈ స్క్రీన్ సహపడుతుంది.

మాస్కో రేడియో విలేఖరి ఒకడు ఈ మధ్య స్వయంగా వెళ్లి ఈ ఇంజనీరును చూసిమాట్లాడివచ్చాడు కొత్తరకం టెలిఫోనుమీద జఖరోవ్‌తో మాట్లాడాడు కూడా. జఖరో చేతిలోవున్న వార్తాపత్రిక పేరును, తేదీనీ సైతం రేడియో విలేఖరి టెలిఫోను లో మాట్లాడుతూ స్పష్టంగా చూడగలిగాడట.

రైలుపెట్టెకు అగ్నిప్రమాదం

చెన్నపురి, జూన్ 1: కలకత్తానుంచి మద్రాసు వచ్చుచున్న మెయిలులో ఒక మూడవ తరగతి పెట్టెకు నేడుదయం ముసునూరు, బిట్రగుంట స్టేషన్లమధ్య అగ్నిప్రమాదం సంభవించింది. వెంటనే పెట్టెలోనుండి ప్రయాణీకులు దిగిపోయారు. ఇంజను పక్కనున్న ఆ పెట్టెనుగైలునుంచి విడదీశారు. ఎవరికీ ప్రమాదం కలగలేదు. నేడు మెయిలు 5 గంటలు ఆలస్యంగా వచ్చింది.

కట్టెల రేషన్లు

కట్టెలరేషను సెప్టెంబరు ఆఖరు అనగా వచ్చేనెలవరో ఆరునెలలు ఉపద్రతి రేషను ఇస్తారని తెలుస్తోంది.

నీటిసరఫరా, విచారణ సంఘం

చెన్నపురి, జూన్ 2: గ్రామాలకు పట్టణాలకు నీటిపంపకి కల్గించే మార్గాలను, చుక్కనీరు పోగొట్టే మార్గాలను అధ్యయనం చేసి ఒక నివేదిక సమర్పించడానికి ఈ క్రింది సభ్యులతో ఒక ఉపసంఘమును మద్రాసు ప్రభుత్వమువారు నియమించిరి. అయ్యదేవర కాళేశ్వరరావు (అధ్యక్షుడు) ఎస్. రంగారెడ్డి, కె. నాచియప్ప గౌండర్, జనాబ్ హెచ్. ఎస్. హుసేన్ ఎ. వి. రామన్, చీఫ్ ఇంజనీరు (పి. డబ్ల్యు. డి.) డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్తు శాఖకి ఇంజనీరు ఎక్జిక్యూటివ్ ఇంజనీరు ఎస్. రాజగోపాలన్ గారు కార్యదర్శిగా నుందురు.

ట్రాంవేను కార్పొరేషన్‌కు ఒప్పగించాలి

చెన్నపురి, జూన్ 2: మద్రాసు కార్పొరేషన్ కార్మికసంఘ ప్రథమ వార్షికసమావేశం నిన్న సాయంకాలం కేపియర్ పార్కులో శ్రీ వి. చక్రవర్తి చెట్టియార్ అధ్యక్షులక్రింద జరిగింది.

మద్రాసులోని ట్రాములను, విద్యుచ్ఛక్తిసప్లయినీ కార్పొరేషన్‌కు వశపరచాలని ప్రభుత్వాన్ని కోరుతూ కార్మికులు ఒక తీర్మానంచేసిరి. కార్పొరేషన్‌లో పని చేసినవారందరికీ కేంద్రప్రభుత్వోద్యోగుల జీతాలను గురించిన ప్రతిపాదనలు అమలుజరపాలని కార్పొరేషన్‌ను కోరుతూ మరొకతీర్మానం చేసిరి.

వేలము ప్రకటన

ఇదివరకు మిలిటరికి బట్టలు కుట్టి సప్లయిచేసిన కంట్రాక్టుతాలూకు మిషన్లు అనగా త్వరగా కుట్టునటువంటి, సింగరు పప్పు సుమారు 200 మిషన్లు మంచి ఆర్డరులో నుండునటువంటియాన్ను ఆఫీసు మేజాలు, కుర్చీలు, బెంచీలు, బల్లలు, రాక్సు,బోర్డులు, కోపత్తులు స్టిగప్పు పంపులు, గంబూట్సులు, గాసు ప్లాంట్లు, దీపాలు, కాలీ డ్రమ్ము, రంగులు, వార్‌నిషులు, కీలు సాపలు, నీళ్ల పంపులు, గర్డరు కుండ్లు, ఎలక్ట్రిక్ వోయర్లు, అలుమినియంపాత్రలు, మోటారు సామానులు మొదలైనవి 1947-వ సం॥ జూన్ నెల 7, 8-వ తారీఖులలో బహిరంగముగా మదరాసు, మౌంటు రోడ్డు, నంబరు 9, అపోసిలోలేదు ఏజన్సీవారి ఆఫీసుయందు వేలము వేయబడును. వేలము జాబితా తయారగుచున్నవి. కోరినవారికి పంపబడును.

GALLEY & Co.,
Govt. Auctioneers, 1/28, General Patters Road, Mount Road, 375, Esplanade, Madras.

కావలెను

చిత్తూరు జిల్లా బోర్డు

ఈ జిల్లాబోర్డు ప్రాథమిక పాఠశాలలలో, క్రింద కనుబఱచిన యుద్యోగములకు అర్హతగల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు వద్దనుండి తే 15-6-47 వఱకు దరఖాస్తుల పంపగోరడమైనది.

1. సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు. (తెనుగు, అరవము లేక ఉర్దు ట్రైండు)
2. హైయర్ గ్రేడు ఉపాధ్యాయులు. (తెనుగు, అరవము, లేక ఉర్దు ట్రైండు) పట్టపని నేర్పరులు.
4. నేతపని నేర్పరులు.
   సదరు విద్యయందు లోయరుగ్రేడు గవర్నమెంటు టీచర్సు సర్టిఫికేటుపొందినవారు
5. మేదరపని నేర్పరులు (బుట్టలు, చెత్తములు, మొదలగునవి అల్లుట నేర్పువారు)
6. కొయ్యపని నేర్పువారు.
   సదరు విద్యయందు ట్రైనింగు పొంది, ఇండస్ట్రియల్ స్కూలు సర్టిఫికేటు పొందియుండువారు.

మరా:-గవర్నమెంటువారిచే నిర్ణయింపబడు జీతము, కనుపుబత్తాలు, ఇవ్వబడును.

సి. అమృతగణేశన్,
స్పెషల్ ఆఫీసర్, డిస్ట్రిక్టుబోర్డు, చిత్తూరు.

శాక్రైన్ 550

పరిశుద్ధమైనది. పౌను 1 కి రు 43 చొ॥న దొరకును. అన్నిరకముల పరిమళద్రవ్యములు గూడ అమ్మబడును.

Royal General Supply Agency,
Bode chawl, Princess Street, BOMBAY2-

కొలిమి పూచవలె వంగని మోకాలు

నడువజాలకపోయిన మధ్యవయస్కుడు

కృష్ణెక్ తీసుకున్నాడు-ఇప్పుడు రోజుకు14మైళ్లునడువగల్గుచున్నాడు

ఈ మనిషి మోకాలులో ఏమి దోషం వుందో X-రేలు చూపజాలక పోయినా అది ఇంకా పట్టుకపోయి పోటుగానే వుంది. అతడు కృష్ణెక్ గురించి విని, మొదటి సీసా పూర్తిచేయగానే ఆబిగువు సడలినది. అతడు యీ విధముగా వ్రాస్తున్నాడు:

"కొన్నియేండ్లక్రితము మోకాలి జాయింటులో నొప్పి వుండేది. అది క్రమంగా వంగడానికి వీల్లేకుండా తయారైనది. 8 నెలలకు పైగా చికిత్సపొందాను. ఎక్కువబాధగాను, మంటగాను వుండుటచే నడవలేకపోయేవాడిని. ఎక్స్-రేగూడా చేయించాను గాని మోకాలిలో ఎట్టే దోషమూ అగుపడలేదు. కృష్ణెక్ సాల్టుల గురించి విని ఒక సీసా తెప్పించి కొద్దిభాగం సేవించినతర్వాత ఆ బిగువుపోయినది. ఇప్పుడు ప్రతిదినం కృష్ణెక్ తీసుకుంటున్నాను. నేను మధ్యవయస్కుడనైనా రోజుకు 12-14 మైళ్లు నడవగలను." A. M.

ఇటువంటి జబ్బులకు కృష్ణెక్ మీకు సహాయం చేస్తుంది. కృష్ణెక్‌లో అనేకరకాల ఖనిజలవణములు సమానపాళ్లలో కలుపబడినవి. అది మూత్రవర్ధకమూ, విరేచనకరమూనూ. ఈ ద్వివిధమగు పనులచేత కృష్ణెక్ శరీర నిర్మాణాన్నంతా పూర్తిగా పరిశుభ్రపరుస్తుంది.

కృష్ణెక్ సాల్టులు అందరూ కెమిస్టులూ, డీలరూ అమ్ముతారు. ఖరీదు సీసా రు1/10-.

No. 1

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు : మద్రాసు.

బ్యాంకు హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను సూడు, నాలుగు నెలలకు రు 10,000/-లు అంతకు మించిన మొత్తాలకు యీ దిగువ వడ్డీ రేట్లకు డిపాజిట్లు ఇప్పుడు స్వీకరింపబడుతవి.

3 నెలలు సంవత్సరానికి 2½%
4 నెలలు సంవత్సరానికి 2¾%

ఎన్. గోపాల అయ్యర్,
కార్యదర్శి, మద్రాసు.

IBN/102

ఎ. వి. నిలయంవారి "లుకోరియా క్యూర్"

స్త్రీ కర్మాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్యవతులనూ, సంతానవతులనూ చేయుటలో సాటిలేని అద్భుతమైన. 90 మాత్రల ప్యాకెట్టు రు. 2-8-0. ప్యాకింగ్ పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్యనిలయం,

[illegible]	—	[illegible]
భవానీ మెడికల్‌స్టోర్సు	—	రాజమండ్రి.
శివరాం & సన్సు	—	మచిలీపట్నం.

అన్ని ముఖ్యమైన పట్టణములలో దొరకును.

SUNSHINE సన్‌షైన్ గ్లాక్సో Glaxo

ఇండియాలో తయారైన బ్యూటీ క్రీమ్.

హెచ్. జె. ఫ్రాక్టర్ అండ్ కో. లిమిటెడ్.
బొంబాయి. కలకత్తా. మద్రాసు. లాహోరు.

బిడ్డలను బొద్దుగా పెంచును

ఇరవకు విధులు గురించిన పుస్తకము 4 అణాల స్టాంపులు పంపినచో పంపబడును. పేరు, అడ్రసు విరి అక్షరములలో గుమస్తాకి వ్రాయుడు. హెచ్. జే. ఫ్రాక్టర్ అండ్ కో. లిమిటెడ్. పోస్టుబాక్సు నెం. 202. బొంబాయి.

SAKTIS

"శక్తి" వారి
చ్యవనప్రాశ

[illegible] జబ్బులకు

అధ్యక్షుడు మధురబాబుగారి శక్తిఔషధాలయము, డక్కా.
ఆయుర్వేదములో అగ్రగణ్యులు. స్థాపితము 1901.
మద్రాసు బ్రాంచి : 157. గ్రాండ్ స్ట్రీట్. మదరాసు.

ఆఫీసు పనివారు అలసటను పోగొట్టుకొన్నారు

వ్యాపారానికి పరుగులు తీయటమంటే, ఎక్కువ కష్టించి పనిచేయడం. అందువల్ల మానసికంగాను శారీరకంగాను యెక్కువ శక్తి వ్యయమవుతుంది. అదనపు జవసత్వములను యివ్వటానికిక్కిపనిచేసేవారు బలప్రదమైన టానిక్ మీద ఆధారపడివుండవలెను. దానికి ప్రతిచోట డాక్టర్ల జవాబు వింకోల.

VIN OLA.

స్పెషల్ సిల్కు షర్టింగు

స్పెషల్ సిల్కు షర్టింగు 600

ముక్కలు ఒక్కొక్కటి 8 గజాల పొడవుగల 10 లు నుండి. 6 గజాలు రు 14లు. స్పెషల్ సిల్కుచీరలు అందమైన అంచు, చక్కనినేత. 1¼ × 6 గజాలు రు 28-8-0 పాదా ఒక్కొక్కటి రు 22-8-0. సిల్కు నేరుమాట్లు డజను 1-కి రు 6-12-0. ఇంగ్లీషులో వ్రాయండి.

A. R & Sons, Ludhiana.

కావలెను

శ్రేష్ఠమైన చౌక సిగరెట్లకు, అగ్గిపెట్టెలకు ఏజంట్లు కావలయును. శాంపిల్సుకు ఉచిత క్యాలెండరుకు వ్రాయండి. ఎస్.ఎ ఫ్రాంటిన్ పెన్నులు, సిగరెట్ లైటర్లుకూడా దొరకును. 5 (2 33)

NATIONAL INDIA CIGARETTE Co.
Beadon Road, Lahore.

ప్రెసిడెంటు అమ్లా

హెర్ ఆయిల్ వుపయోగించుము: అది కేశమును అభివృద్ధి చేయుటకు; పెండ కండ్లు పిటికి చల్లదనమును యివ్వగలదు.

రతోడ్ ప్రింటింగ్ కంపెనీ,
మాన్యుఫాక్చరింగ్ కెమిస్ట్సు:
21: తుంపింగం వీధి, పాతపేట – మదరాసు.

నోటిఫికేషన్

గుంటూరు మెడికల్ కాలేజి

ప్రీ-రెజిస్ట్రేషన్ ఎక్జామినేషన్

ప్యాసయిన గుంటూరు మెడికల్ కాలేజి విద్యార్థులకు అనాటమీలోను, ఫిజియాలజీలోను క్లాసులు, గుంటూరులో, గుంటూరు మెడికల్ కాలేజి బిల్డింగునందు, 16-6-47 తేదీనుండి ప్రారంభించబడును.

స్పెషల్ ఆఫీసరు,
గుంటూరు మెడికల్ కాలేజి స్కీము,
గుంటూరు.

నోటీసు

శ్రీమతి ఎ సుబ్బలక్ష్మమ్మ, జమీందారిణి, మహారాణీపేట, విశాఖపట్నం. వారిచే న్యూ ఢిల్లీలోని ట్రాపికల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారిచే జారీ చేయబడిన 8512, 8513 నెంబర్ల పాలసీలు పోయినట్లు నోటీసు యివ్వబడినది. వాటి కాలపరిమితి పూర్తి యగుటచే, యివ్వవలసిన మొత్తములు (రు. 20,000/-లు) ఈ తేదీ మొదలు నెలరోజులలోపల యీ దిగువ వారికి ఎట్టి ఆక్షేపణ అందకపోయినచో, పైచెప్పిన వారికి కంపెనీవారు చెల్లించెదరు.

రామశరణ్,
కార్యదర్శి, ట్రాపికల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్, న్యూ ఢిల్లీ.

ప్రకటన.

వల్లభాపురము (కైవాలి తాలూకా)

నా భర్త గారపు లంకిరెడ్డి వీరారెడ్డిగారి కుమారుడు వెంకటరెడ్డిగారు వారి తల్లిగారి దుర్బోధనకులోనై నా మనోవర్తికి భంగము కలుగచేయు దురుద్దేశముతో లేని ఋణములను సృష్టించి ప్రతిఫలశూన్యము గాను, లాభాదిగాను అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నించుచున్నారు. వారు లోకులకు యివ్వవలసిన బాకీలు లేవు. వారి తాలూకు వల్లభాపురము, పుయ్యూరు గ్రామములలోని ఆస్తులను యెవ్వరు కొన్నను నా మనోవర్తి హక్కులకు లోబడి క్రయమును పొందినట్లుగా యెంచబడును.

లంకిరెడ్డి మాదమ్మ
చాగంటిపాడు, బెజవాడ తాలూకా.

పంచదార బిళ్లలు

పంచదారకు ప్రత్యామ్నాయంగా వాడదగిన ఉత్తమమైన వస్తువు. ఒక బిళ్ల ఒక తులము పంచదారతో సమానము. ఒక కప్పుకు సరిపోవును. సరసమైన ధరలు. స్టాకిస్టు – ఏజంట్లకు ప్రత్యేక ధరలు. రిటైలర్లు స్టాంపులు పంపితే శాంపిళ్ళు పంపబడును. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

Saraswat Corporation Ltd,
Mattancheri - Cochin.

కుంకుమ బొట్టు

కుంకుమ బొట్టులకు మాదక ద్రవ్యాలు లేకుండుట విశేషము. వివరములకు: యస్ పుల్లారెడ్డి అండ్ కో., గోపాలపురం, తూర్పుగోదావరి (Via) తణుకు. M. S. M

ఆంధ్రోనిపిల్లెను విడుదలచేయాలి

సమ్మె నాయకుల ప్రకటన

చెన్నపురి, జూన్ 2: మద్రాసు కార్మిక సంఘాధ్యక్షులు ఆంధ్రోనిపిల్లెను వెంటనే విడుదలచేసి వారిపై బహిష్కరణాజ్ఞను రద్దుపరచవలసిందని బకింగ్‌హామ్ అండ్ కర్నాటిక్ మిల్స్ కార్మికులసమ్మె నిర్వాహకుడు శ్రీ టి. వి. కళ్యాణసుందరం మొదలియార్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయుచు నేడు సంఘకార్యాలయమున పత్రికా సమావేశంలో ఒక ప్రకటనచేసిరి. ఇప్పటి వారిని విడుదలచేసినందువల్ల సమ్మెసమాప్తి కాగల అవకాశమున్నదనీ, శాంతిభద్రతలు కలుగగలదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్లీడర్లపై బహిష్కరణాజ్ఞ విధించిరి కాబట్టి, అట్టి శాంతిని కాపాడుటకు వెంటనే బహిష్కరణాజ్ఞను రద్దుపరచవలసిందనీ శ్రీ మొదలియార్ చెప్పిరి.

శ్రీ నుపర్ల సూర్యప్రకాశ రావుగారి ప్రకటనపట్ల ఆసమ్మతి వెలిబుచ్చుచూ, సమ్మె నాయకుల అనుమతిని వారు పొందలేదనీ, సమ్మెను విరమింపచేయు అధికారము కార్మికసంఘమునకే గలదనీకూడా చెప్పిరి.

భవిష్య కార్యక్రమనిర్ణయమును చేయవలసినది కార్మికులేనని, శ్రీ సూర్యప్రకాశరావుగారి ప్రకటనతో తాము కీడు నింపుటలేదనీ ఆంధ్రోనిపిల్లే పత్రికారు చెప్పిరి.

సైదాపేటలో 144 వ సెక్షన్

సెంబియం పోలీసుస్టేషనుకు అయిదు మైళ్ల దూరంలో ఏదిక్కునా 14 రోజుల వరకు సభలు, ఊరేగింపులు జరపరాదని నిషేధించుచూ సైదాపేట సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు ఉత్తరువుచేసిరి. అందువల్ల యెరుకలచేరిలో (పెరంబూరుకు 3 మైళ్లు) సభ జరుపుటకు చేరిన కార్మికులు సభ జరుపకుండానే తిరిగిపోయిరి. ఎట్టి సంఘటనా జరుగకుండా పోలీసువారు మిల్లు ప్రాంతాల గట్టి బందోబస్తు చేసినారు.

మే 31 వ తేదీని అయినవరం సభలో ఆంధ్రోనిపిల్లే అరెస్టయినప్పుడు అల్లరి చేసినారనే కారణంపై వ్యాసర్పాడి పోలీసులు నేడు 15 మంది కార్మికులను అరెస్టు చేసిరి.

పోలీసుల దౌర్జన్యము

చెన్నపురి, జూన్ 3: శ్రీ టి. వి. కల్యాణసుందరం, ఆంధ్రోనిపిల్లె సతిగారలు నిన్న సాయంత్రం హోంశాఖామంత్రిని మానే శాంతి నెలకొల్పుమని పేరుతో పోలీసులు దౌర్జన్యము చేయుచున్నారనియు, విచారించవలెననియు కోరగా మంత్రిగారు విచారణచేసెదమనిరి.

ఆంధ్రోనిపిల్లె సతి భర్తను చూడవలెనని కోరగా సానుభూతితో ఆమె కోర్కెను ఆలోచించగలమని మంత్రిగారు చెప్పిరి.

హర్తాళంలో పాల్గొన్న 7 గురికి కఠిన శిక్ష

మధుర మాజిస్ట్రేటు తీర్పు

మధుర, జూన్ 2: నిరుడు జూన్‌లో కాశ్మీర్ సంస్థానాధికారులు పండిట్ నెహ్రూను అరెస్టు చేసినప్పుడు మధురలో అధిక్షేపణ సూచకంగా 21 వ తేదీన హర్తాళం జరిగింది; ఈ సందర్భంలో రాళ్లు రువ్వినందుకున్నూ, నిషేధాజ్ఞకు విరుద్ధంగా రోడ్లమీద సుమిగూడి నందుకున్నూ మధుర మాజిస్ట్రేటు అరెస్టయిన వారిలో 7 గురికి 2 ఏళ్ల కఠినశిక్ష 450 రూపాయల జరిమానా విధించాడు; జరిమానా చెల్లించనివారు అదనంగా 8 మాసాల కఠిన శిక్ష అనుభవించ వలసి ఉంటుంది. పైచెప్పిన 7 గురి లోనూ మధుర కమ్యూనిస్టు కుట్రకేసులో పాల్గొన్నవారు ముగ్గురు ఉన్నారు. హర్తాళం జరిగిన రోజున అనగా జూన్, 21వ తేదీన మిల్స్ మానేజింగ్ డైరెక్టర్ అయిన సర్ జేమ్స్ డోర్ గారు కారులో ఇంటికి తిరిగి వెళ్తుండగా ముద్దాయిలు ఆయన కారు మీదికి రాళ్లు విసినారనీ ఆయన కారుకూ ఆయనకూ చెబ్బలు తగిలినవనీ ముద్దాయిల మీద నేరం ఆరోపించబడింది.

"సిల్వర్ ఆరో" క్రొత్త రైలుబండి

ఈనెల 4 తేదీ నుండి మద్రాసు సెంట్రలుస్టేషనులో "సిల్వర్ ఆరో" అని నామకరణం చేయబడిన క్రొత్త నమూనా రైలుబండి జనులు చూచుటకై ప్రదర్శింపబడును. ఇండియా గవర్నమెంటు రైల్వే శాఖా సభ్యులను డాక్టర్ మత్తయి గారు తమ రైల్వే బడ్జెటు ఉపన్యాసంలో సూచించిన ప్రకారంగా ఆశేక క్రొత్త సౌకర్యములు యీ రైలుబండియందు ప్రయాణీకులకు గలవు. ఈ రైలుబండియొక్క వర్ణన యాత్రా యీనెల 8 తేదీ సాయంకాలము 7 గంటలకు ఆ రైలుబండి యిందులోనుండియే మద్రాసు కేడియోవారిచే ప్రసారం కాస్టు చేయబడును.

తిరుపతిదేవాలయ హరిజనప్రవేశం

హైకోర్టులో విచారణ వాయిదా

చెన్నపురి, జూన్ 3: తిరుపతి దేవాలయములో హరిజనులను ప్రవేశపెట్టనీయకుండా తాత్కాలికంగా జారీచేసిన ఉత్తరువును ఉపసంహరించుకోవలసిందని దేవస్థాన ధర్మదాయ సంఘంవారు పెట్టిన పిటీషను విచారణను నేడు మద్రాసు హైకోర్టులో జస్టిస్ మహబుద్దీన్ జూన్, 6 శుక్రవారం మధ్యాహ్నానికి వాయిదా వేసిరి.

దేవాలయములో హరిజనులను ప్రవేశపెట్టనీయరాదని ధర్మదాయ సంఘమునకు ఉత్తరువు చేయవలసిందిగా మహామహోపాధ్యాయ శ్రీ అనంతకృష్ణ శాస్త్రిగారు చిత్తూరు కోర్టులో పిటీషన్ పెట్టిరి. వేసవి అనంతరం ఈ పిటీషన్ విచారించబడును. ఈలోగా ప్రవేశపెట్టనీయకుండా తాత్కాలికంగా ఉత్తరువు చేయవలసిందని శ్రీ శాస్త్రిగారు మద్రాసు హైకోర్టులో పిటీషన్ పెట్టిరి. వారి ప్రార్థనను అంగీకరించుచూ ఇటీవల జస్టిస్ మహబుద్దీన్ అట్టి ఉత్తరువును జారీ చేసిరి. ఆపైన మద్రాసు ప్రభుత్వం మద్రాసు హరిజన దేవాలయ ప్రవేశాధికార చట్టమును 1947 జూన్ 2 నుండి అమలు జరిపినది. ఈ చట్టం దృష్ట్యా హరిజనులు తిరుపతి దేవాలయమును ప్రవేశింప గోరినట్లయితే తాము నివారించుట చట్ట విరుద్ధం కాగలదనీ అందువల్ల పై ఉత్తరువును ఉపసంహరించుకొన వలసిందనీ హైకోర్టును ప్రార్థించుచూ దేవస్థాన సంఘం వారు, మద్రాసు ప్రభుత్వ సలహాపై ఒక పిటిషన్ పెట్టిరి.

నేడు ఈ పిటిషన్ జస్టిస్ మహబుద్దీన్ విచారణకురాగా, శ్రీ అనంతకృష్ణశాస్త్రిగారి తరపున వాదం ఇంకాసిద్ధంకాలేదని, వ్యక్తిని కావలెనని కోరినారు. తత్ఫలితంగా జస్టిస్ మహబుద్దీన్ విచారణను శుక్రవారం మధ్యాహ్నానికి వాయిదావేసిరి.

ప్రధానికి బి. యస్. మూర్తిగారి విజ్ఞప్తి

చెన్నపురి, జూన్ 2: 10 వేల మంది హరిజనులతో జూన్ 15 తేదీని తిరుపతి కొండకెక్కి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయమును ప్రవేశించనున్నారని తెలుపుచూ ప్రధానమంత్రి శ్రీ ఓమందూరు రామస్వామిరెడ్డియార్‌ను యాత్రకు నాయకత్వం వహించవలసిందని కోరుచూ ఆంధ్రాప్రాంత హరిజనసేవక సంఘాధ్యక్షులు శ్రీ బి. యస్. మూర్తిగారు ప్రధానికి ఒక లేఖ వ్రాసిరి. అదినమున హరిజనులతో దేవాలయమును ప్రవేశించుటకు రావలసిందని సేవా గ్రామ ఆశ్రమవాసులు ఆచార్య భన్సాలేగారినీ, శ్రీమతి రాజేశ్వరి నెహ్రూను, తదితర హరిజన సేవకులనూ, శ్రీ మూర్తిగారు ఆహ్వానించిరి.

శ్రీరామాలయంలో హరిజనులకు ప్రవేశం

బెజవాడ, జూన్ 2: తిరువెంకట శ్రీరామాలయంలో నేడు హరిజనులకు ప్రవేశమివ్వబడింది. ఈవుత్సవ సందర్భాన, బెజవాడ కాంగ్రెసు కమిటీవారు, దేవాలయావరణలో ఇవాళ ప్రొద్దున 7 గంటలకు బ్రహ్మాండమైన సమావేశం ఒకటి ఏర్పాటు చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నంబియార్ గారు ప్రసంగక్రమంలో గాంధీజీని ప్రకాశంగారిని సంస్తుతించారు.

సటరాజాలయ ప్రవేశం

చిదంబరం, జూన్ 2: హరిజనులను నేటి సాయంత్రము చిదంబరంలో వున్న సుప్రసిద్ధ నటరాజాలయంలోకి ప్రవేశించనిచ్చారు. స్వామి సహజానందగారు (ఎం. ఎల్. ఏ.) హరిజనార్చకులను ఆలయంలోకి స్వయంగా వెంటబెట్టుకొని వెళ్లి స్వామికి పూజచేశారు.

తిరుపతి విశ్వవిద్యాలయం

తిరుపతి, జూన్ 2: నిన్నటిదినము సాయింత్రము "రాయలసీమ" పత్రికాలయములో బహిరంగ సభ తిరుపతి దేవస్థాన రిటైర్డు పేష్కార్ శ్రీ సాధు, సుబ్రహ్మణ్య శాస్త్రిగారి అధ్యక్షతక్రింద జరిగింది.

శ్రీ కో. ర. వెంకయ్యగారు రాయలసీమకు ప్రత్యేకంగా విశ్వ విద్యాలయము కావలయుననియు రాయలసీమలోని కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయములో కలిపి వేయకూడదనియు చెప్పిరి. పిమ్మట చర్చ జరిగింది. అందులో రాయలసీమ సంపాదకులు శ్రీ కె. నరసయ్యగారు, యస్. వి యస్. శాస్త్రి మొదలగువారు పాల్గొనిరి. పిమ్మట రాయలసీమను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేర్చే యోచనను నిరసిస్తూ ఒక తీర్మానం చేయబడెను.

తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయమును యేర్పరచే సంకల్పమును ప్రభుత్వము వారు త్వరలో కార్యరూపంగా అమలు పరచవలయుననియు, అంతవరకు రాయలసీమ కళాశాలలను మదరాసు విశ్వవిద్యాలయములోనే యుండునట్లు చేయవలయుననియు తీర్మానించిరి.

మదరాసులో "రాయలసీమ విద్యార్థి సంఘము"ను స్థాపించి పై తీర్మానములను అమలులో పెట్టుటకు కృషి చేయవలయుననియు తీర్మానించిరి. (స్వ. వి.)

తిరుపతి ఆలయం హరిజన ప్రవేశం

తిరుపతి, జూన్ 1: మద్రాసు ప్రభుత్వపు తంతి ఆజ్ఞ మేరకు, తిరుపతి దేవస్థాన కమిషనర్ శ్రీ ఏ. జయరామనాయుడుగారు నేటి ఉదయం మద్రాసుకు వెళ్లి ఆలయప్రవేశ సంబంధములో హైకోర్టు వారి తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వులను రద్దుచేయుటకు కావలసిన చర్యలను తీసుకొంటారు.

తిరుమల తిరుపతి దేవస్థానకమిటీ సమావేశము జూన్ నెల 4 తేదీ మద్రాసులో కాస్మాపాలిటన్ క్లబ్బులో జరుగును.

స్వ. వి.

గురువాయూర్ దేవాలయంలో హరిజన ప్రవేశం

గురువాయూర్, జూన్ 2: ప్రశాంతమును భక్తి తాత్పర్యపూరితమును అయిన వాతావరణంలో హరిజనులకు ప్రథమ పర్యాయంగా నేడిక్కడ దేవాలయ ద్వారాలు తెరువబడినవి. దాదాపు దశాబ్దన్నర క్రిందట కేలప్పన్ గారు ఆలయ ప్రవేశోద్యమం సత్యాగ్రహం ప్రారంభించినప్పుడు ఈ దేవాలయ ప్రాంగణంలో జరిగిన సంఘర్షణలు కల్లోలాన్నీ నేటి ప్రశాంత వాతావరణంతో పోల్చిచూస్తే, ఇంతటి మహత్తరమైన పరిణామం ఇంత స్వల్ప వ్యవధిలో సాధ్యమైందా అని ఎవరికైనా ఆశ్చర్యం కలగకమానదు. కేలప్పన్ గారు ఆరోజుల్లో ప్రాయోపవేశంకూడా చేయడానికి నిశ్చయించుకున్నారు. కాని చివరికి గాంధీజీ ఆదేశాన్ని అనుసరించి ఈ ఉద్దేశ్యం విరమించుకోవలసి వచ్చింది; హరిజనులకు ప్రవేశమిస్తేనే బాధ్యత స్వయంగా తాను నెత్తినవేసుకుంటానని గాంధీజీ కేలప్పన్ గారికి వాగ్దానంచేశాడు. ఆ వాగ్దానం హరిజనాలయ ప్రవేశచట్టం రూపంలో నేటికి ఫలించింది.

స్నానఘట్టంలో ప్రాణిగండము

తిరుపతి, జూన్ 2: నిన్నటి దినము తిరుపతికి సమీపమున ముగ్గురు యువకులు బావిలో స్నానము చేయుచుండిరట. ఆ సమయమున ఆ దారిలో ఒకడు పోవుచు ఆ యువకులు తనకు సబ్బు యిచ్చినయెడల స్నానము చేయుదునని చెప్పెను. కాని ఆ యువకులు సబ్బు యిచ్చుటకు నిరాకరించిరి. తనకు సబ్బు యివ్వకపోయెడల వారి ముగ్గురిని బావిలో త్రోసివేయుదునని బెదిరించెనట. కాని ఆ యువకులు అందుకు భయపడలేదు. అందుచే మొదటి యిద్దరిని అతడు బావిలో పడద్రోసెను. కాని వారిద్దరు ఈదుకొని బయటికివచ్చిరి. మూడవ యువకునకు ఈత తెలియదనియు తన్నుమాత్రము బావిలో త్రోయకద్దనియు అతనిని వేడుకొన్నాడట. కాని అతడు ఇది తమాషాయని చెప్పి అతనిని బావిలోకి త్రోసివేసెనట. కాని అతడు తిరిగిరాలేదు. నీటిలో మరణించెనా. ఆ రీతిగా త్రోసిన వానిని పోలీసువారు అరెస్టు చేసిరి.

(స్వ. వి.)

తంజావూరు సరస్వతీ మహల్ గ్రంథాలయం

శ్రీ కళా వెంకట్రావుగారి సందర్శనం

తంజావూరు, జూన్ 2: రివిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు తంజావూరు సరస్వతీ మహల్ గ్రంథాలయమును దర్శించుటకై నేటి ఉదయం 9 గంటలకు వచ్చిరి. అచటి గ్రంథములకు ప్రతులు వ్రాయుటకై నియమింపబడిన ఆంధ్రా యూనివర్శిటి పండితులు స్వాతిపత్రమొసంగిరి. "ఆంధ్రా యూనివర్శిటి తరపున డైరెక్టరు శ్రీ పింగళి లక్ష్మీకాంతం యం. ఎ. గారి ఆధిపత్యమున సరస్వతీ మహాలులోని ప్రాచీనాంధ్ర తాళపత్ర గ్రంథములను కాపీచేయుచున్నాము. కాపీ చేసిన గ్రంథముల నన్నింటిని చూపించిరి. వారు యీ గ్రంథముల నన్నింటిని అక్కడక్కడ చదివి కవి నామములను తెలిసికొని సంతోషమును వెలిబుచ్చిరి.

తెనాలిలో రూ 20 వేల చోరీ

తెనాలి, మే 30: తెనాలి కొత్తపేటలో పంకా వీరభద్రయ్యగారి అల్లుడు పి. వి. జి. మోహనరావుగారి ఇంటిలో నిన్న టిరోజు రాత్రి దొంగలు ప్రవేశించి 20 వేల రూ. విలువగల వెండి బంగారు నగల నపహరించిరి. పోలీసువారికి రిపోర్టు చేయబడెను. పోలీసువారు కేసును దర్యాప్తు గావించుచున్నారు. స్వ. వి.

అధికారోత్పత్తి ఉద్యమం

చెన్నపురి, జూన్ 3: అధికారోత్పత్తి ఉద్యమాన్ని మరించి గత సంవత్సర రైతులకు ప్రభుత్వం ఇచ్చిన వసతులన్నిటినీ 1356 ఫసలీలో కూడా ఇవ్వదలచినట్లు ప్రభుత్వం నేడు ప్రకటించింది.

కొండజాతుల సలహాసంఘం

గోహాట్, జూన్ 1: రాజ్యాంగ పరిషత్తు నియమించిన అల్పసంఖ్యాక వర్గవారి సలహాసంఘం అస్సాం పరిసరాల్లో నివసిస్తున్న కొండజాతి ప్రజలకండి కావలసిన సూచనలు సేకరించడం పూర్తి అయింది.

అస్సామ్ ప్రధాని బార్డోలాయి గారి అధ్యక్షతక్రింద ఏర్పడ్డ ఆ సంఘం బూపాయి కొండలు, మిజోకొండలు, పాదియా ప్రాంతాలు, మొదలైనచోట్ల విరివిగా సంచరించి వాసులు, జాతులు, అబ్బోర్లు, దఫ్లాలు, గారోమేళ్లు మొదలైన వివిధ జాతులకు చెందిన ఎందరి లక్షల ప్రజల నాయకులతో సంప్రదించి వారి అభిప్రాయాలను సేకరించిరి.

ఈ సంఘం తన అభిప్రాయాన్ని రాజ్యాంగ పరిషత్తుకు త్వరలోనే అందించవలసి ఉంటుంది.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 3:

వేరుసెనగ: (581 పౌ 1-కి ఎక్సుపోస్తా గిడ్డంగులు) పెషిన్ (సేల్స్ టాక్సుతో సహా) పప్పు బస్తాకు 180-0-0

వేరుసెనగనూనె: ఇంగ్లీషుశాంతి (500 పౌనుగలది. 1-కి పౌక్కు రకం. రెడి ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతో సహా) మదరాసు, వెల 280,

"వాయిదా" జూన్, జూలై, ఆగస్టు 296-0-0 (అమ్మువారు) ఆగస్టు) సెప్టెంబర్ అక్టోబరు 298 0-0(కొనువారులేరు, టెంకాయనూనె 38 పౌను గల డబ్బా...

ఆముదం మిల్ డిలివరి ఎక్సుపెల్లర్ పర్ ఇంగ్లీషుశాంతి 500 పౌనులు గలది రు. 335-0-0.

పంచదార

1½ అండర్ టికానగర్ రు. 50-2-8
2 ,, పాలాసపేట 65-4-6

బంగారు - వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ వెల 72-14-0 పెట్లాబంగారు తులం 112-12-0 యూసుబంగారు 111-8-0 సీమ వెండి తులం 100-కి (రెడి) 168-12-0 తులం వెండి 1-కి 1-12-0.

మద్రాసులో హవుమార్కెటు

ఇనుము కమ్మిచీలలు 1" × 15 జి. 0-6-7; 1¼" × 16 జి. 0-7-0; 1½" × 13 జి లేక 14 జి. 0-5-1; 2" × 10 జి. లేక 12 జి. 0-4-11; 3" నుండి 6" పౌను 1 కి 0-4-6. ఇనుముకొయ్య మరచీలలు షిలింగు 1 కి 0-14-0 నుంచి 2 రూ. కుళాయిల యిత్తడిమూతలు ½"రూ 2-0-0, ¾" రూ 2-8-0 నుండి రూ 3-8-0. (ఒక్కమూతిధర) యం. యస్. చదరపు పట్టెలు యిరుసుపట్టెలు హండ్రెడ్ వెయిట్ 1 కి రూ 13-4-0 యం. యస్. రౌండు రేకులు హండ్రెడ్ వెయిట్ 1 కి ½ పైగా రూ 13-4-0 ⅛" రూ 13-7-0 3/16" 14-8-0 ¼" రూ 17. గాల్వనైజ్డు రేకులు హండ్రెడ్ వెయిట్ 1 కి 16 జి రూ 17-8-0 24 జి. రూ 18-4-0 26 జి రూ 20-15-0 బేలింగ్ హూప్సు హండ్రెడ్ వెయిట్ 1 కి ¾" రూ 48-4-0 ½" రూ 50-12-0 మలామతీగెలు హండ్రెడ్ వెయిట్ 1 కి రూ 27-8-0 నుండి రూ 46-4-0 ముళ్ల తీగెలు హండ్రెడ్ వెయిట్ 1-కి 12 జి. 35-4-0 మారిస్ గడియాలు చీలలు పౌను 1 కి ¼" 5/16" రూ 2-8-6 3/8" రూ 2, ½" 0-14-0. ఆంగిల్సుప్లేట్సు: – హండ్రెడ్ వెయిట్ 1 కి రూ 12-12-0 నుండి రూ 13-12-0 బి.యస్. జాయింట్లు హండ్రెడ్ వెయిట్ 1 కి రూ 12-12-0.

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 2: జూలై 34 28/34 28 అక్టోబరు 30 00/30.00 డిశంబరు 29.14/29.15 జనవరి 28.69/28.68 మార్చి 28 68/28 68 మే 28.22/28 22 జూలై 27 40/27.40 అక్టోబరు 24 80/24 80.

మిడ్లింగ్ హోజు	36 63
అక్టోబరు (గరిష్ఠధర)	30 00
(కనిష్ఠధర)	29 78

శ్రమజీవి ప్రెస్ లిమిటెడ్

(1938 నంll ఇండియన్ కంపెనీయాక్టుక్రింద స్థాపించబడినది.)

రిజిస్టర్డు ఆఫీసు: 73, ఆచారప్పన్ వీధి, జి. టి మద్రాసు

ప్రింటింగ్ ప్రెస్‌లు: మద్రాసు: 73, ఆచారప్పన్ వీధి, రాజమండ్రి: 3/40, ఇన్నీసపేట.

అనుమతించబడి జారీ చేయబడిన మూలధనము రు 1,00,000

వాటా 1-కి రు 10/- చొప్పున 10,000 వాటాలుగా విభజింపబడినది. దరఖాస్తుతో రు 5/-లు, అలాట్‌మెంటుతో రు 5/-లు చెల్లించవలెను. సుమారు రు 80,000 విలువగల షేర్లకు దరఖాస్తు చేయబడినది. సుమారు రు 50,000లకు అలాటు చేయబడెను. కొలది షేర్లుమాత్రమే యున్నవి

వెంటనే పని ప్రారంభించు నిమిత్తము "యూనివర్సల్ ప్రింటర్స్" అను అచ్చాఫీసును, సమస్త యంత్రసామగ్రితో కొనడమైంది. శ్రీ వి. టి. గోపాలన్, M.A. మేనేజరుగా నియమింపబడ్డారు.

తెలుగు, అరవము, ఇంగ్లీషుభాషల్లో అన్నిరకములైన అచ్చు పనులు సకాలమునకు, సక్రమముగా, పవిత్రముతో, సరసమైన చార్జీలకు చేయబడును.

వివరములకు, ప్రాస్పెక్టస్‌కు, షేరు దరఖాస్తులకు రిజిస్టర్డు ఆఫీసుకు వ్రాసిన పొందవచ్చును.

For శ్రమజీవి ప్రెస్ లిమిటెడ్ (మద్రాసు)

మకాం: మదరాసు. 1-6-47.

మేనేజింగ్ ఏజెంట్స్: "శ్రీవాణీస్"
చిలకమర్తి సత్యనారాయణాచార్య,
మేనేజింగ్ పార్టనర్.



ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

చింతపండు, ధనియాలు, కాఫీ సప్లై చేయుటకు టెండర్లు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ షాపులకు 1947 సంవత్సరం జూలై నెలలో చింతపండు, ధనియాలు, కాఫీ సప్లై చేయుటకు క్రింద చెప్పిన విధంగా సూపర్ స్క్రైబ్ చేసి, సీల్డుకవర్లలో విడివిడిగా టెండర్లు డిప్యూటీ జనరల్ మానేజరు (గ్రెయిన్ షాప్సు) వారిచే 19-6-1947 తేదీ సాయంత్రం 3 గంటలవరకు తీసుకొనబడును.

ప్రతి రకంలోనూ కావలసిన మొత్తములు క్రింద చూపబడినవి

సరుకు	కావలసిన మొత్తము	చెల్లించవలసిన ధరావతు సొమ్ము	టెండరు కవరుమీద వ్రాయవలసినది
చింతపండు	3000 ఇంపీరియల్ మణుసులు	రు. 500/-	GS/OR/53/IV.
ధనియాలు	65 టన్నులు	రు. 500/-	GS/OR/81.
కాఫీ	25 టన్నులు	రు. 500/-	GS/OR/51/IV.

ప్రతి సరుకుకు టెండర్లు విడి విడిగా నిర్ణీతఫారములలో పంపవలెను. టెండరు ఫారం కాపీ ఖరీదు రు. 1/- ఈ సొమ్ము మద్రాసు, పార్కుటౌన్‌లోని యీ రైల్వే పే మాస్టర్ అండ్ కాషియర్ గారికి చెల్లించవలెను. టెండరు ఫారము ఖరీదు క్రింద పంపు మణిఆర్డర్లుగాని పోస్టల్ ఆర్డర్లుగాని, ఈ రైల్వే పే మాస్టర్ అండ్ కాషియర్ గారి అడ్రసుకు పంపవలెను

. . టెండరు ఫారము ఖరీదు క్రింద చెల్లించిన సొమ్ముకు పే మాస్టర్ అండ్ కాషియర్ గారివల్ల యివ్వబడే రసీదును దిగువ సంతకముదారు ఆఫీసులో చూపించి, సప్లయికి సంబంధించిన షరతులు నిబంధనలతో సహా టెండరు ఫారములను పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరు మార్చుకొనరూడదు. దానిఖరీదు వాపసు చేయబడదు.

Madras. 31-5-47.

DY GENERAL MANAGER,
(Grain Shops)

కావలెను

మదరాసు ప్రెసిడెన్సీలో సబ్ ఏజెన్సీల యెస్టాబ్లిషుమెంటులకు మెట్రికులు, నాన్ మెట్రికులు కావలెను. వివరములకు: The Indo Finance & Transportation Corporation, Delhi

DIAMOND READY DYERS

Dye your clothes at home at cheap cost in fast and shining colours of Blue Pink Salmon Green Red Yellow Lavender Chocolate Violet and black Any 11 cakes by V.P of Rs. two only.

DIAMOND SOAP Co., Kalyan.

అన్నిబాధలను నొప్పులను
వెంటనే నివారించుటకు
కాస్పిన్
నమ్మకమైన నిరపాయకరమైన శాంతివారిణి.

ట్యూబులలో గాని, ప్యాకెట్లలో గాని దొరకును.



బెంగాల్ కెమికల్

ఏజెంట్లు: ఎన్. దేశాయ్ గొండరు అండ్ కో, 14, బందరువీధి, మదరాసు.

Edited, Printed & Published by Sambhu Prasad, at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, G. T., Madras